


STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 83 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 సోమవారం 02 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్






మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ ఆతిథ్యానికి రుణపడి ఉంటా..

## ప్రభాస్ బాహుబలి మూవీకి రివ్యూ ఇస్తా : మిస్ వరల్డ్ చువాంగ్‌శ్రీ..!

తెలంగాణలో ఆతిథ్యానికి రుణపడి ఉంటానని మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని హైదరాబాద్ హైటెక్స్ వేదికగా శనివారం జరిగిన పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 72వ మిస్ వరల్డ్ గెలిచిన ఈ థాయ్ సుందరి మాట్లాడుతూ.. ఈ విజయం తనకు ఎంతో సంతోషం కలిగించిందని చెప్పింది. బ్యూటీ విత్ పర్పస్‌ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొంది. తెలంగాణలో సోషల్ సర్వీస్ చేయనున్నట్లు పేర్కొంది. మిస్ వరల్డ్ కిరీటం అందుకునే సమయంలో భావోద్వేగానికి గురయ్యానని.. అదే సమయంలో షాక్‌కు గురయ్యానని చెప్పింది.

పోటీల్లో తాను మాత్రమే విజేతను కానని.. పోటీదారులంతా తన దృష్టిలో విజేతలేనని చెప్పింది. ఇక్కడ మొదలైన తన ప్రయాణం చాలా అద్భుతమని.. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నానని చెప్పింది. తెలంగాణ ప్రజలు గౌరవ ఆతిథ్యం ఇచ్చారని.. వారిని మరిచిపోలేనని చెప్పింది. తెలంగాణ టూరిజాన్ని ప్రమోటం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పింది. మిస్ వరల్డ్ కావాలన్న తన కల నెరవేరిందని చెప్పింది. హైదరాబాద్ అంటే తనకు ఇష్టమని, తెలంగాణ ఆతిథ్యం బాగుందని చెప్పింది. చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయని.. ఓపల్ ఫర్ హర్ ప్రాజెక్టు కోసం మరింత కృషి చేస్తానని చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా భారీయ చిత్రాలు, నటీనటుల గురించి సైతం థాయ్ సుందరి మాట్లాడింది. భారత్ నుంచి మిస్ వరల్డ్‌గా విజయాన్ని అందుకున్న వారిలో ఎవరంటే ఇష్టం అని మీడియా ప్రశ్నించగా.. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమేనని చెప్పింది. తనకు ఇష్టమైన మానుషి చిల్లర్‌ను ఫైనల్‌లో కలిశానని.. అలాగే, తనకు ప్రియాంక చోప్రా సైతం ఇష్టమేనని చెప్పింది. ఆమె నుంచే తాను స్ఫూర్తి పొందానని.. తనకు వీలున్న సమయంలో సినిమాలు చూస్తానని తెలిపింది. పలు బాలీవుడ్ సినిమాలు చూస్తానని.. తనకు అలియాభట్ తెలుసునని చెప్పింది. అలియా నటించిన గంగూబాయి కథియావాడి నాకెంతో నచ్చిందని.. అది మూవీ ప్రేక్షకులను ఆలోచింప చేసేలా ఉందని చెప్పింది.

అయితే, బాహుబలి మూవీ గురించి విన్నానని.. ఆ మూవీ చూడలేదని పేర్కొంది. పోటీలు పూర్తయ్యాక ఆ మూవీని చూడాలని నాకు నేనే ఒట్టు వేసుకున్నానని.. మళ్లీ ఇక్కడికి వచ్చే నాటికి తప్పకుండా ఆ మూవీపై రివ్యూ ఇస్తానని చెప్పింది. అవకాశం వస్తే బాలీవుడ్ సినిమాలో నటిస్తానని.. అదే నాకు ఓ మంచి అవకాశం అవుతుందని చెప్పుకొచ్చింది. మిస్ వరల్డ్ కిరీటం గెలువడం తన జీవితంలో అద్భుతమైన రోజని.. వ్యక్తిగతంగానే కాకుండా థాయ్‌లాండ్ ప్రజలకు మైలురాయిగా అభివర్ణించింది. ఈ విషయంలో తాను గర్వపడుతున్నానని.. మిస్ వరల్డ్ వేదికపై తమ దేశానికి గుర్తింపు లభించిందని పేర్కొంది.

మొదటి పేజీ తరువాయి

# సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ

కవిత తన లేఖలో, జీహెచ్‌ఎంసీ అధికారులు టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేని విధానం ప్రవర్తించారని పేర్కొన్నారు. వర్షాకాలానికి సంబంధించి 'ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్' పేరుతో కొంతమంది అధికారులు కొన్ని ప్రత్యేక సంస్థలకు మద్దతుగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ టెండర్ల నిబంధనలను విదేశీ సంస్థలకు అనుకూలంగా మార్చారని, వాహనాల విషయంలో విదేశీ కంపెనీలకే అవకాశం కల్పించే విధంగా నిబంధనలు రూపొందించారని కవిత తెల్పి చెప్పారు. అదే సమయంలో, ఈ మార్పులతో తెలంగాణ బీసీ కాంట్రాక్టర్లకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆమె వివరించారు. రాష్ట్రానికి చెందిన చిన్న కాంట్రాక్టర్లకు అవకాశాలు దూరమవుతుండటమే కాకుండా, కొందరు ఏజెన్సీలకే లబ్ది చేకూరేలా నిబంధనలను మలిచారని అన్నారు. ఒకే సంస్థకు చెందిన రెండు ఏజెన్సీలకు లబ్ది కలిగేలా నిబంధనల్ని తయారు చేయడం ద్వారా అసలైన పోటీని విస్మరించారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ తొమ్మిది జోన్ల వారీగా టెండర్లు పిలుస్తున్న నేపథ్యంలో, ఈ టెండర్ల మార్పులతో ఏడాదికి ప్రభుత్వంపై రూ.5.85 కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉందని ఆమె లేఖలో హెచ్చరించారు. ఇది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే చర్యగా అభివర్ణించారు. ఇలాంటి టెండర్ విధానాలు స్థానిక కాంట్రాక్టర్ల హక్కులను హరించడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసేలా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. టెండర్లను వెంటనే రద్దు చేయాలని, కొత్తగా పారదర్శక విధానాలతో ప్రక్రియ చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఆమె కోరారు. ఈ లేఖతో మున్సిపల్ పరిపాలనలో జరుగుతున్న అవకతవకలపై కొత్త చర్చ మొదలైంది. స్థానిక కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు కూడా ఈ వ్యవహారంపై స్పందించే అవకాశముంది.

మొదటి పేజీ తరువాయి

# బంగ్లా మాజీ ప్రధాని హసీనాపై మరో నేరాభియోగం

దేశంలో సంక్షోభ సమయంలో భద్రతాదళాలు తీసుకున్న చర్యలకు నాటి దేశాధినేత హసీనాదే బాధ్యత అని తాజాగా చెప్పారు. ఆమె చేపట్టిన అణచివేత కార్యక్రమంలో దాదాపు 1500 మంది మరణించగా 25,000 మంది గాయపడ్డారు.గత ఏడాది బంగ్లాదేశ్‌లో అల్లర్లు చెలరేగడంతో ఆ దేశ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. దాదాపు 15 ఏళ్లపాటు ఆమె దేశాన్ని పరిపాలించారు. గత ఆగస్టులో ఆమె ఢాకాను వీడి న్యూఢిల్లీకి చేరుకున్నారు. నాటి నుంచి ఆమె అక్కడే ఆశ్రయం పొందారు. బంగ్లాదేశ్‌లో యూనస్ నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వరుసగా హసీనాపై కేసులను బనాయిస్తోంది. ఆమె కుటుంబ సభ్యులపై పలు ఆరోపణలు వచ్చాయి.మరోవైపు ఆమెపై ఇప్పటికే 100కు పైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ ఆమెపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతుంది.

# మద్యం తాగి వాహనాలు నడపవద్దు పిట్లం ఎస్సై రాజు

పిట్లం సమయజ్యోతి జూన్ 1

పిట్లం శివారులోని సంగారెడ్డి నుండి అకోలా జాతీయ రహదారి 161 పై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిరంతరం కొనసాగుతున్న రూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు



# ఎరువుల బస్తాలపై ప్రమాదకర ప్రయాణం

పిట్లం సమయజ్యోతిజూన్ 1

పిట్లం ప్రాణాలకు తెగించి ప్రయాణాలు ఎంత ప్రమాదకరము తెలిసిన కొందరు మాత్రం నిర్లక్ష్యాన్ని వీడటం లేదు పిట్లం ప్రధాన రహదారిపై ఇలాంటి దృశ్యాలు కనిపించింది ట్రాక్టర్ నిండా మందు సంచులు తరలిస్తుండగా వాటిపై ఓ వ్యక్తి ప్రమాదకరంగా కూర్చుని ప్రయాణించాడు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలు తీవ్ర పరిమాణాలకు దారి తీస్తాయి పోలీసులు అవగాహన కల్పించిన కొందరు మాత్రం మారడం లేదు



# కదిలిందిర 'బడిబాట' విద్యా ఉద్యమమై

## ప్రజాప్రభుత్వం ఎత్తిన ప్రధాన ఎజెండాయై



1) ఊరు వాడ గూడెం తండ తెలంగాణ క్షేత్రమంత ప్రతి బిడ్డ బడి చేరేందుకే కొనసాగాలనీ కదిలిందిర 2)శిక్షణల అనుభవంతో నాణ్యమైన విద్యనిచ్చు మానసిక వికాసంతో విద్యా బుద్ధుల నిచ్చు కదిలిందిర 3) అధునాతన పరికరాలు అతినూతన విధానాల్తో విద్యార్థుల ధ్యాస పెంచి విజ్ఞానపు నిలయాలు చేయ కదిలిందిర 4) పేద సాద చదవాలి ఉన్నంతంగ ఎదగాలి 'చదువులమ్మ' ఆశీస్సులతో 'విలువైన' వనరులవ్వాలి కదిలిందిర 5) సర్కారు బడి అంటే సమస్యల ముడి కాదు బడుగుల బ్రతుకులన్నీ బాగుచేసే గుడి అని.కదిలిందిర సుతారి మురళీధర్ టీచర్ ఎస్ ఏ(ఎం) జడ్.పి.హెచ్.ఎస్ పత్తిపల్లి, మం %ు% జిల్లా: ములుగు. 9618939828. తెలంగాణ రాష్ట్రం.

# తిరుమలగిరిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

ఆత్మకూరు( సమయజ్యోతి )జూన్ 1

ఆత్మకూరు మండలం తిరుమలగిరిలో బూర నర్సయ్య, శాంతమ్మల జ్ఞాపకార్థం,వారికుమారులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాకుమారులు, బూర,రాజేందర్,బూర సారంగపాణి,బూర రమేష్ లు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతృప్తినిచ్చిందన్నారు.



# జర్నలిస్టు యాకుబ్ ను పరామర్శించిన ధారావత్ రమేష్ నాయక్

సమయజ్యోతి వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి జూన్ 1



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన జాటోతు యాకుబ్, సమయజ్యోతి తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కీ నర్సంపేట ఏరియా సివిల్ హాస్పిటల్ లో, చేతికి కంతి లాగా ఏర్పడగా, సర్జరీ అయినందున, మిత్రులు ధరవతు రమేష్ నాయక్ యాకుబ్ ను వారి స్వగృహంలో పరామర్శించారు భగవంతున్ని మీరు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు స్నేహితులు రమేష్ నాయక్ , యాకుబ్ కి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది

మొదటి పేజీ తరువాయి

# కృత్రిమ మేధతో రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ విధానం పునఃప్రారంభం

తెలంగాణలో రిజిస్ట్రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయి. రేపటి నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తిరిగి ప్రారంభం కానుంది. దీంతో పాటు, ప్రజలకు సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించే లక్ష్యంతో 'ఏఐ ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్ 'మేధ'ను కూడా ప్రభుత్వం ప్రారంభించింది. ఈ చర్యతో ప్రజలు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగి, సమయం ఆదా అవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.కొద్దికాలంగా నిలిచిపోయిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం పునరుద్ధరించింది. రేపటి నుంచి ప్రజలు తమ రిజిస్ట్రేషన్ పనుల కోసం ముందుగానే ఆన్‌లైన్‌లో స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చు. ఇది కార్యాలయాల్లో రద్దీని తగ్గించడంతో పాటు, ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో రిజిస్ట్రేషన్ పనులను పూర్తి చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ విధానం ద్వారా ఇప్పటికే 45,191 డాక్యుమెంట్లు విజయవంతంగా రిజిస్టర్ అయినట్లు అధికారులు తెలిపారు. ఇది ఈ విధానం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందో స్పష్టం చేస్తోంది.రిజిస్ట్రేషన్ సేవలను మరింత ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్ 'మేధ'లిలను అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బాట్ ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని, డాక్యుమెంట్ల వివరాలను, ఫీజుల వివరాలను తమ ఫోన్‌లోనే సులభంగా తెలుసుకోవచ్చు. దీనివల్ల కార్యాలయాలకు స్వయంగా వెళ్లాల్సిన అవసరం లేకుండానే చాలా ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి. ఇది రిజిస్ట్రేషన్ సేవల్లో పారదర్శకతను పెంచడంతో పాటు, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని తక్షణమే అందిస్తుంది.తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా మార్చడమే లక్ష్యంగా ఈ నూతన సంస్కరణలను చేపట్టింది. స్లాట్ బుకింగ్, ఏఐ చాట్‌బాట్ వంటి సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ చర్యలు రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడమే కాకుండా, మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించి, అవినీతికి తావు లేకుండా చేస్తాయని భావిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఇక బౌలర్లకు పండగే..

2025 ఐ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) త్వరలోనే కొత్త రూల్స్‌ను తీసుకురాబోతున్నది. ఇది బౌలర్లకు పండగలాంటి వార్తే. వన్డే క్రికెట్‌లో గత కొద్ది సంవత్సరాలుగా రెండు బాల్స్ నిబంధన అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ రూల్ బౌలర్లకు పెద్దగా అనుకూలంగా లేదని.. బ్యాటర్లకు ఉపకరిస్తుందనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో కొత్త నిబంధనతో బౌలర్లకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఒక వన్డే ఇన్నింగ్‌లో రెండు వేర్వేరు బాల్స్‌ను ఒక్కో ఎండ్ నుంచి 25 ఓవర్ల చొప్పున బౌలింగ్ వేస్తున్న విషయం తెలిసిందే. అయితే, క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి కొత్తగా ఈ కొత్త నిబంధన అమలులోకి రానున్నది. ఈ రూల్స్ ప్రకారం.. మ్యాచ్ ప్రారంభం నుంచి 34 ఓవర్లకు రెండు బాల్స్‌ను ఉపయోగిస్తారు. అప్పటి నుంచి ఒక్కో ఎండ్ నుంచి రెండో బాల్స్‌ని ఉపయోగిస్తారు. అయితే, 35వ ఓవర్ తర్వాత ఫీల్డింగ్ సైడ్ రెండు బాల్స్‌లో ఒకదాన్ని మాత్రమే ఎంచుకొని.. మిగతా ఓవర్ల వరకు అదే బాల్‌ను వినియోగించాల్సి ఉంటుంది. గతంలో రెండు బాల్స్ వాడటం వల్ల ఒక బంతి చాలా ఎక్కువగా పాతబడకపోవడం వల్ల రివర్స్ స్వింగ్ చాలా అరుదుగా లభిస్తుండేది. కానీ, 35వ ఓవర్‌లో ఒకే బాల్‌ను కొనసాగించడం వల్ల బంతి పాతపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాంతో చివరి 10 ఓవర్లలో రివర్స్ సింగ్ లభించే అవకాశాలు మరింత పెరుగుతాయి. దాంతో బౌలర్లకు మరింత ప్రయోజనకరంగా ఉండనున్నది. వన్డేల్లో బ్యాట్స్‌మెన్ హవా ఎక్కువగా ఉంది.. బౌలర్లకు ఎలాంటి ప్రయోజనం లేదనే విమర్శలు వచ్చాయి. బాల్‌కు, బ్యాట్‌కు మధ్య పోటీ సమతూకంగా ఉండాలని చూడాలని పలువురు మాజీలు డిమాండ్ చేశారు. తాజాగా ఐసీసీ వన్డే ఫార్మాట్‌లో సమతూకం తీసుకువచ్చినట్లవుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బడిపిలుస్తోంది

వరంగల్ జిల్లా (సమయజ్యోతి) జూన్ 1



ఓ ఉపాధ్యాయుడా, ఉదారమైన ఉన్నత మైన విలువైన విద్యనందించే ఉపాధ్యాయుడావేసవికాలంలో వేగవంతంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విలువలు పెంపొందించి మనబడి మన ఊరు మన పిల్లలు మన భవిష్యత్తు అని తెలియజేసే ఉపాధ్యాయుడాచరకలలెత్తే యువతరపురులెత్తే నవతఊరికి ఉపకారం-బడికి సహకారం అందించే పెద్ద మనసున్న పెద్దల ఉన్నత ఉద్యోగులు(ప్రజా ప్రతినిధులు-పరిపాలకులు శక్తివంతమైన మహిళాశక్తి సంఘాల సహాయాలు కోరుకుంటూ-కలుసుకుంటూ మనకోసం మన బడి కోసంమహోన్నతమగా నిలిచేమన విద్యార్థుల తల్లిదండ్రులనుఅమ్మకడుపే అండతోకలిసే ఉపాధ్యాయుడామన ప్రభుత్వం మన పిల్లల బాగుకోసం బహువిధాలుగాబహుముఖ ప్రజ్ఞ గల ఉపాధ్యాయులను నియమించిన విషయం తెలియజేసే ఉపాధ్యాయుడాప్రభుత్వ బడులు బంగారు వెలుగులుప్రతి విద్యార్థి ఎదుగుదల మన ఎదుగుదల మన ఊరు మనబడి పిలుస్తోందంటూ బడిబాట పట్టిన ఉపాధ్యాయుడా వందనంవందనం ఉపాధ్యాయులారా పత్తి నర్సింహారెడ్డి ప్రధానోపాధ్యాయులు పాపయ్యపేట



# తెలంగాణ ఆతిథ్యానికి రుణపడి ఉంటా

తెలంగాణలో ఆతిథ్యానికి రుణపడి ఉంటానని మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని హైదరాబాద్ హైటెక్స్ వేదికగా శనివారం జరిగిన పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 72వ మిస్ వరల్డ్ గెలిచిన ఈ థాయ్ సుందరి మాట్లాడుతూ.. ఈ విజయం తనకు ఎంతో సంతోషం కలిగించిందని చెప్పింది. బ్యూటీ విత్ పర్పస్‌ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొంది. తెలంగాణలో సోషల్ సర్వీస్ చేయనున్నట్లు పేర్కొంది. మిస్ వరల్డ్ కిరీటం అందుకునే సమయంలో భావోద్వేగానికి గురయ్యానని.. అదే సమయంలో షాక్‌కు గురయ్యానని చెప్పింది.



మిగతా 2

# సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ





**హైదరాబాద్,సమయజ్యోతి**

హైదరాబాద్ వర్షాకాలం నిత్యం సమస్యలతో భాదపడుతున్న నగరవాసులకు భద్రత కల్పించేందుకు ఏర్పాటుచేసే మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ టెండర్లలో తీవ్ర అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆమె లేఖ రాశారు. కవిత తన లేఖలో, జీహెచ్ఎంసీ అధికారులు టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేని విధంగా ప్రవర్తించారని పేర్కొన్నారు.

మిగతా 2లో

# ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా..

## 12 మంది సైనికుల మృతి.. మాస్కోపై కీవ్ ప్రతీకార దాడులు..!

రష్యా-ఉక్రెయిన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు పెరిగాయి. ఉక్రెయిన్ సైనిక శిక్షణా విభాగం ప్రదేశంలో ఆదివారం రష్యా జరిపిన క్షిపణి దాడిలో కనీసం 12 మంది ఉక్రెయిన్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందికిపైగా గాయపడ్డారని ఉక్రెయిన్ గ్రౌండ్ ఫోర్సెస్ తెలిపింది. మధ్యాహ్నం 12:50 గంటలకు ఈ దాడి జరిగిందని పేర్కొంది. అయితే, రష్యా ఒకేసారి 472 డ్రోన్లను ప్రయోగించిందని.. ఇందులో 385 డ్రోన్లను అడ్డుకున్నట్లు చెప్పింది. దాడికి దారి తీసిన పరిస్థితులను వెలికితీసేందుకు ఓ దర్యాప్తు కమిషన్‌ని ఏర్పాటు చేసినట్లు ప్రకటనలో పేర్కొంది. ఉక్రెయిన్‌లోని ఉత్తర సుమీ ప్రాంతంలో ఒలెక్సివ్కాని తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది.

రష్యా దాడులతో ఉక్రెయిన్ సైతం ప్రతీకార దాడులకు తెగబడింది. ఉక్రెయిన్ పెద్ద సంఖ్యలో డ్రోన్‌లతో మాస్కోపై దాడికి పాల్పడింది. అయితే, భారీ మొత్తంలో ఉక్రెయిన్ దాడులకు పాల్పడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

తూర్పు సైబీరియా సరిహద్దులోని సైనిక స్థావరాలే లక్ష్యంగా సుదీర్ఘంగా ప్రయాణించ గల డ్రోన్లను ఉక్రెయిన్ ప్రయోగించింది. ఉక్రెయిన్ దాడిని రష్యాలోని ఇర్కుట్స్ గవర్నర్ ధ్రువీకరించారు. ఆ దేశానికి చెందిన రిమోట్ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ మిలటరీ యూనిట్‌ను ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఒలెన్యా, బెలయా సహా నాలుగు మిలటరీ



ఎయిర్‌బేస్‌లపై దాడులు జరిగినట్లు తెలిపింది.

మిగతా 2లో



# ఫ్రాన్స్‌లో పీఎస్‌జీ విజయోత్సవాలు

## చెలరేగిన హింస.. 192 మందికి గాయాలు

ఫ్రాన్స్‌లో నిర్వహించిన ఫుట్‌బాల్ ఛాంపియన్స్ లీగ్ పోటీల్లో పారిస్ సెయింట్-జర్మైన్ (%గూా+%) ఫుట్‌బాల్ క్లబ్ జట్టు.. ఇంటర్ మిలన్ జట్టుపై విజయం సాధించింది. దాంతో వేలమంది ఆ జట్టు అభిమానులు సంబురాల్లో మునిగిపోయారు. ఈ సంబురాలు ప్రత్యర్థి జట్టు అభిమానులతో ఘర్షణకు దారి తీశాయి. ఇరుజట్ల అభిమానుల ఘర్షణల్లో ఇద్దరు మరణించారు. 192 మంది గాయపడ్డారు.పారిస్ వీధుల్లో జరిగిన ఈ వేడుకలు హింసాత్మకంగా మారడంతో భద్రతాదళాలు రంగంలోకి దిగాయి. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు బాష్పవాయువు ప్రయోగించాయి. ఈ సందర్భంగా నిరసకారులు పలు వాహనాలకు నిప్పు పెట్టారు. బస్ షెల్టర్లను ధ్వంసం చేశారు. వేల మంది స్టోర్లు, దుకాణాల్లో చొరబడి అందులోని వస్తువులను దోచుకున్నారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన భద్రతా బలగాలపై దాడులు చేశారు.ఫుట్‌బాల్ జట్ల అభిమానుల్లో అసాంఘిక శక్తులు కలిసిపోయి ఈ దారుణాలకు పాల్పడ్డాయని అధికారులు తెలిపారు. ఘర్షణలకు కారణమైన వారిలో 559 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. హింసపై దర్యాప్తు చేపట్టారు.

# మీనాక్షి నటరాజన్‌తో సీతక్క భేటీ

**హైదరాబాద్, జూన్ 1**

**సమయజ్యోతి**

ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక ఆదివారం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. పొలిటికల్ అఫైర్స్ కమిటీలో స్థానం కల్పించినందుకు మీనాక్షికి సీతక్క ధన్యవాదాలు ధన్యవాదాలు తెలిపారు.



2లో.

## కృత్రిమ మేధతో రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ విధానం

# పునఃప్రారంభం

**హైదరాబాద్, జూన్ 1**

**సమయజ్యోతి**

తెలంగాణలో రిజిస్ట్రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయి. రేపటి నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తిరిగి ప్రారంభం కానుంది. దీంతో పాటు, ప్రజలకు సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించే లక్ష్యంతో 'ఏఐ. ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్ 'మేధ"ను కూడా ప్రభుత్వం ప్రారంభించింది. ఈ చర్యలతో ప్రజలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగి, సమయం ఆదా అవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.కొద్దికాలంగా నిలిచిపోయిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం పునరుద్ధరించింది. రేపటి నుంచి ప్రజలు తమ రిజిస్ట్రేషన్ పనుల




కోసం ముందుగానే ఆన్‌లైన్‌లో స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చు.

మిగతా 2



# బంగ్లా మాజీ ప్రధాని హసీనాపై మరో నేరాభియోగం

**జూన్ 01 సమయజ్యోతి**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై అక్కడి ప్రాసిక్యూటర్లు మరో నేరాభియోగం మోపారు. సామాన్య పౌరులపై క్రూరత్వం ప్రదర్శించినట్లు ఆరోపణలు చేశారు. 2024లో విద్యార్థుల ఉద్యమాన్ని ఆమె క్రూరంగా అణచివేయాలని చూసినట్లు అభియోగంలో పేర్కొన్నారు. భద్రతా దళాలు, తన పార్టీ సభ్యులు ఈ ఉద్యమాన్ని అణచివేసేందుకు చర్యలు తీసుకోవాలని హసీనా నేరుగా ఆదేశించినట్లు గుర్తించామని చెప్పారు.ఇందుకు సంబంధించిన ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్‌లు, వీడియో ఆధారాలు ఉన్నాయని చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం ఆదివారం తెలిపారు. దీనికి 81 మందిని సాక్షులుగా పేర్కొన్నారు.

మిగతా 2

సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# నవతరానికి ఉద్యమ చరిత్ర చెప్పాలి

20 14 జూన్ 2న సంబురాలు జరుపుకొంటూనే పునర్నిర్మాణానికి ముగ్గులు పోసుకుంటూ ముందుకుసాగాం. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదంతో ముందుకుసాగింది తెలంగాణ ఉద్యమం. 'తెలంగాణ నా స్వప్నం-స్వరాష్ట్ర సాధనే ధ్యేయం' అన్న ఏకవాక్య నినాదంతో టీఆర్‌ఎస్ రాజకీయ ఉద్యమ పార్టీని నెలకొల్పి, మడమతిప్పని పోరుతో 14 ఏండ్లు ఉద్యమించి కేసీఆర్ రాష్ట్రసాధకుడయ్యారు.

2014 నుంచి దశాబ్దకాలం పాటు కేసీఆర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కరువునేలపై నీళ్లు పారించేందుకు మిషన్ కాకతీయతో చెరువులకు పునరుజ్జీవనం కలిగించారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కోటి ఎకరాల మాగాణానికి అపర భగీరథుడు కేసీఆర్ నీళ్లందించడంతో తెలంగాణ పచ్చబడింది. గ్రామస్వరాజ్యం తిరిగి ఊపిరిపోసుకుని నిలిచింది. హైదరాబాద్‌ను ఐటీ కేంద్రంగా కేటీఆర్ తీర్చిదిద్దారు. కేసీఆర్ తెలంగాణలో రైతు రాజ్యం నిర్మించారు. దేశానికే తెలంగాణను మోడల్‌గా నిలిపింది కేసీఆర్. దీన్ని చరిత్ర ఎన్నటికీ కాదనలేదు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తెలంగాణను తల్లి కోడిలా తన రెక్కల కింద కాపాడారు కేసీఆర్. గంగాజమునా తెహజీబ్ సంస్కృతిని చెక్కుచెదరకుండా కాపాడింది బీఆర్‌ఎస్. కేసీఆర్ హయాంలో ఈ నేలపై ఎన్‌కౌంటర్లు లేవు. తెలంగాణను ఆకలితో అల్లాడే స్థితి నుంచి బయటపడేసిన ఖ్యాతి తెలంగాణ తొలి ప్రభుత్వానికే దక్కుతుంది.జూన్ 2 స్ఫూర్తితో ఇప్పుడు రెండు విషయాలను మనం గుర్తుచేసుకోవాలి. 2014 జూన్ 2కు ముందు తెలంగాణను అన్ని రకాలుగా ధ్వంసం చేసిందెవరు? తెలంగాణ ఏ ఆధిపత్యవాదుల పాదాల కింద నలిగింది? తెలంగాణలో బడులు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని దుంపనాశనం చేసిన పార్టీలేవి? కోట్లాది ఎకరాల బంగారు పంటభూములను కరువు నేలగా మార్చిన విలన్లు ఎవరు? ఏ పార్టీలు? నల్లగొండను ఫ్లోరోసిస్ పెనుభూతంలా పట్టిన పెత్తందార్లెవరు? తెలంగాణను ఎన్‌కౌంటర్ల నెత్తురు ముద్దను చేసి వేలాదిమంది ప్రాణాలు పోవటానికి కారకులెవరు? ఏయే పార్టీలన్నది ఈ తరం తెలుసుకోవాలి. మొత్తంగా తెలంగాణ అస్తిత్వాన్ని అణచివేసి ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక వికాసంపై పెత్తనాలు చేస్తూ, తొక్కేసిన పార్టీలెవరివి? ఆ పార్టీల పెద్దలెవరు? 1969 స్వరాష్ట్ర ఉద్యమానికి, 1997 నుంచి మొదలైన అస్తిత్వ పోరు 2001 ఏప్రిల్ 27న టీఆర్‌ఎస్‌గా ఏర్పడటానికి ఏయే పార్టీలు కారణం? ఏ పార్టీల పెద్దలు కారకులు? 14 ఏండ్ల మలిదశ తెలంగాణ ఉద్యమంపై విషం కక్కిన పార్టీలు, ఆధిపత్య పెత్తందార్లెవరు? స్వరాష్ట్రం వచ్చాక కూడా పునర్నిర్మాణానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించిందెవరు? నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని, నేటి తొలి, మలి దశల స్వరాష్ట్ర ఉద్యమాలను నిర్దాక్షిణ్యంగా అణచివేసి తెలంగాణను తల్లడిల్లేలా చేసిన పెత్తందార్లెవరు? ఆనాడు, ఈనాడు తెలంగాణకు విలన్ ఎవరు? విధ్వంసకారులెవరు? తెలంగాణ వలసపోయి వలవల ఏడ్వటానికి కారకులెవరు? 60 ఏండ్లు తెలంగాణ ప్రగతిని, సాంస్కృతిక వికాసాన్ని అణగదొక్కినవాళ్లే ఇపుడు స్వరాలు మార్చి మాట్లాడుతుండటాన్ని కొత్త తరం గమనించాలి. తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసినవాళ్లే తెలంగాణ విముక్తి ప్రదాతలమని చెప్పడాన్ని ఈ నేల ఎప్పటికీ జీర్ణించుకోలేదు.

మన తాతల, తండ్రుల ఏడు తరాలను యమగోసలు పెట్టినవాళ్లే ఇప్పుడు తెలంగాణ ప్రదాతలుగా మాట్లాడుతున్న విషయాన్ని నవతరం, యువతరం సంపూర్ణంగా అర్థం చేసుకోకపోతే తెలంగాణకది తీరని నష్టంగానే మిగిలిపోతుంది. జూన్ 2ను సంపూర్ణంగా అవలోకనం చేసుకుంటే తెలంగాణకు కాపలాదారులెవరో? కుట్రదారులెవరో? తెలిసిపోతుంది.తెచ్చుకున్న తెలంగాణ తెర్లుకాకుండా చూసే బాధ్యతను భుజానికి వేసుకున్నవాడే నేటి హీరో. ఆ పాత్ర పోషించగలిగిన దమ్మున్న మొనగాడు కేసీఆర్. అందుకే ఆయనను ఉటంకిస్తూనే 'దటీజ్ కేసీఆర్' అని తెలంగాణ నేల చెప్పుకొన్నది. ఆ బక్క మనిషే బడుగుల తెలంగాణకు అండగా నిలువగల మహాశక్తి. 2014 జూన్ 2కు ముందు తెలంగాణను విధ్వంసం చేసిందెవరో? 2014 తర్వాత మా నడిగూడెం చివరి భూములదాకా నీళ్లందించిన చరిత్ర ఎవరిదో ఏ ఊరినడిగినా చెప్పుద్ది. నలుగురు కూర్చునే చావళ్ల కాడ చర్చించండి. ఊరుకు కావాల్సిన అన్ని వసతులు ఎప్పుడొచ్చాయో ప్రతి తల్లి, ప్రతి తండ్రి, ప్రతి ఇంటా చర్చించుకోవడమే స్వరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇది నేను బీఆర్‌ఎస్‌ను సమర్థిస్తూ మాత్రమే రాయటం లేదు, యావత్ లో అతితక్కువ సమయంలో వేగవంతంగా జరిగిన పునర్నిర్మాణాన్ని నిరంతరంగా రాసిన రచయితగానే రాస్తున్నాను. ఇంద్రవెల్లిని నెత్తురుటేర్లలో ముంచిందెవరో ఇంద్రవెల్లి స్థూపం సాక్షిగా చెప్పకపోతే తెలంగాణ అర్థం కాదు. తాగు, సాగు నీళ్లు లేని తెలంగాణ తెలియకపోతే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ అర్థం కావు.'బోలో స్వతంత్ర భారత్‌కి జై', జైజై తెలంగాణ.. జై వీర తెలంగాణ' అంటూ చిన్నప్పుడు నడిగూడెం వీధుల్లో తిరిగిన నాడు, ఆ రెండింటి గురించి తరగతి గదిలో సార్లు మాకు పాఠంలాగా చెప్పారు. తెలంగాణను ధ్వంసం చేసిందెవరు? సిరిసిల్ల, జగిత్యాల జాతరలు జరగటానికి కారకులెవరు? వీరతెలంగాణ సాయుధ పోరు ను నెత్తురుటేర్లలో ముంచిందెవరు? 1969 ఉద్యమంపై తూటాలెక్కుపెట్టి వందలాది మంది ని చంపిన పాలకులెవరు? మలిదశ ఉద్యమం మొదలవుతుంటే తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసిన పార్టీలు, పాలకులెవరు? 2001 ఏప్రిల్ 27 నుంచి 14 ఏండ్ల సుదీర్ఘ పోరును రాజకీయ ప్రక్రియ ద్వారా నడిపిందెవరు? ఆ బక్క మనిషి ఒక్కడే పిడికిలి బిగించి 'జై తెలంగాణ' అని దిక్కులు పిక్కటిల్లేలా అరుసుకుంటూ పోతుంటే స్వరాష్ట్ర ఉద్యమాన్ని అణచివేసిన దొరలెవరు? 14 ఏండ్ల పోరులో తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానాలు చేసుకునేందుకు కారకులెవరు? ఆ పార్టీలేవి? అసెంబ్లీలో తెలంగాణ పదం ఉచ్చరిస్తే అడ్డుపడ్డదెవరు? అసలు తెలంగాణకు విలన్లు ఎవరు? హీరోలు ఎవరు? ఈ తరం పిల్లలు అడిగే ప్రశ్నలకు గత చరిత్ర సమాధానం చెప్పాలి. స్వరాష్ట్రం కోసం జరిగిన సమర చరిత్రను పిల్లలకు తరగతి గదుల్లో చెప్పాలి.

# జూన్ 10 లోగా అంగన్వాడి కేంద్రాలను ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలి


### మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ సమయజ్యోతి**

ఈ రోజు స్థానిక సుడా కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అద్దె భవనాల్లో ఉంటున్న అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాల్సిందిగా ఇదివరకే ఆదేశించామని, 63 కేంద్రాలను మార్చారని తెలిపారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అన్ని అంగన్వాడి కేంద్రాలను జూన్ నెల 10వ తేదీలోగా ఖాళీగా మరియు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు లేదా ప్రభుత్వ భవనాల్లోకి తప్పనిసరిగా మార్చాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ సంబంధిత మహిళా శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఇట్టి ఆదేశాలు విషయంలో ఆలసత్వం వహిస్తే సంబంధిత అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాఠశాలల్లోకి అంగన్వాడీలను మార్చిన తర్వాత అక్కడ ఏవైనా వసతులు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ సెంటర్లు సహా ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదివరకే మంజూరైన మౌలిక సదుపాయాల కల్పన పనులను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ రెహ్మాన్ మరియు సిడిపిఓలు పాల్గొన్నారు.



# శంషాబాద్ ఎంఐఎం అధ్యక్షుడిగా అసనుద్దీన్

**శంషాబాద్. జూన్ 1.**

**సమయజ్యోతి.**



శంషాబాద్ మండల మున్సిపల్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడిగా అహ్మద్ నగర్ కు చెందిన మహమ్మద్ అసలుద్దిన్ ను ఎన్నుకున్నారు. హైమద్ నగర్ లో ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్. సమక్షంలో పార్టీ ఇంచార్జ్ ఉప్పుగూడ కార్పొరేటర్ సమద్ బిన్ అబ్బాద్. మాజీ కార్పొరేటర్ హబీబ్ జైన్ ఆరిఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయనను మునిసిపల్ మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అసనుద్దీన్ మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపల్ మండలంలో పార్టీ పటిష్టానికి కృషి చేస్తానని అన్నారు. మైనార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని పేర్కొన్నారు. శంషాబాద్ అధ్యక్షుడిగా తనకు అవకాశం



# ప్రేమ పెళ్లి.. ఫ్లై ఓవర్ పైనుంచి దూకి యువకుడు ఆత్మహత్య

బొటానికల్ గార్డెన్ ఫ్లైఓవర్ పైనుంచి ఓ వ్యక్తి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుంటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం%ొ% శ్రీకాకుళం జిల్లా హీరా మండలం అంబేద్కర్ నగర్ ప్రాంతానికి చెందిన గొట్టివాడ చిన్నా అలియాస్ సూర్య(28) ఒడిషాకు చెందిన రమ్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. మాదాపూర్‌లో భార్యతో ఉంటూ పెయింటర్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా భార్యాభర్తలు ఇద్దరికి గొడవలు జరుగుతండటంతో ఇద్దరు వేర్వేరుగా ఉన్నారు.ఇటీవల మళ్లీ కలిసి మాదాపూర్‌లోనే ఉంటున్నారు. భార్య తరుపు బంధువులు రావడంతో మళ్లీ గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం చిన్నా భార్య రమ్యతో గొడవపడి బయటకు వచ్చాడు. గచ్చిబౌలిలో ఉండే తన సోదరి యమున వద్దకు వచ్చాడు. ఎన్ని సార్లు ఫోన్ చేసినా భార్య లిఫ్ట్ చేయకపోవడంతో మధ్యాహ్నం సమయంలో సోదరి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం 3.52 గంటల సమయంలో నేను వెళ్లి పోతున్నా. మీరు జాగ్రత్తగా ఉండండి అని అక్క బావకు వాయిస్ మేసేజ్ పెట్టాడు. కొద్ది నిమిషాల వ్యవధిలోనే కొత్తగూడ ఫ్లైఓవర్ మీది నుంచి బొటానికల్ గార్డెన్ జంక్షన్లో దూకాడు.

# బీసీల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి వెళ్లిన జిల్లా నాయకులు

**కరీంనగర్ సమయజ్యోతి**

హైదరాబాద్ లో జరిగిన బీసీల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో గల కళింగభవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ లో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో నామినేటెడ్ పదవులలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశం ఇవ్వాలని కోరారు. జిల్లా, మండల స్థాయిలో బీసీ వాదం బలంగా నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యకుడు గ్రీకు రవీందర్, మోటుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 10వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల పై చదువుల కోసం సువర్ణ అవకాశం కల్పించనున్న సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్

- విద్యార్థులు స్థిరపడే వరకు ఏ కోర్సు చేసిన అయ్యే ఖర్చును భరించేలా ముందుకు వచ్చిన కపిల్ విద్యా వారధి
- తల్లిదండ్రులు లేని, నిరుపేద ,ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు, 470 పై మార్కులు సాధించిన వారికి 8వ తేదీన అర్హత పరీక్ష
- సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు అప్పిడి రాజారెడ్డి

**కరీంనగర్ సమయజ్యోతి**

పదవ తరగతి లో ఉత్తీర్ణులైన నిరుపేద , తల్లిదండ్రులు లేని విద్యార్థుల పై చదువుల కోసం ఆర్థిక సహాయం చేయడానికి సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్ణయం తీసుకుందని , అందులో భాగంగా కపిల్ విద్య వారధి పేరుతో విద్యార్థులకు ఆర్థిక చేయూతని వ్వడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ట్రస్టు ఉపాధ్యక్షులు అప్పిడి రాజిరెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు, తల్లి , తండ్రి లేని విద్యార్థులు , 470 పై మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఇందుకోసం సంస్థ ఈనెల 8 న నిర్వహించనున్న అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన పదిమంది విద్యార్థినీ, విద్యార్థులను చేయడం జరుగుతుందని , ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేయడంజరుగుతుందని తెలిపారు. సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ను కరీంనగర్లో 1990 లో స్థాపించబడిందని, ట్రస్టు ఆధ్వర్యంలో సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్, కపిల్ బాల కుటీర్, సంక్షేమ స్కాలర్ స్కీం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులు విద్యను కొనసాగించే ఆశయాన్ని గౌరవించి వారికి అవసరమైన మద్దతు అందించడం కోసం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ట్రస్ట్ సువర్ణ అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు %షుషు. ఖుజూఅశ్రీ ఎఅంఖు ఖుతీఖుం-ప్తుఱ .శీతీస్ర% వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో జూన్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని , జూన్ 8న కరీంనగర్లో అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు.

# బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న పచ్చి ఎరువు ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

### (పచ్చి రొట్ట ఎరువులు)

### వ్యాపారి చదలవాడి ఉపేందర్ అరెస్ట్.

### ఎస్సై జి ఉపేందర్ స్టాఫ్ ను అభినందించిన జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ ఐపీఎస్

**తొర్రూర్ జూన్ 1 (సమయజ్యోతి)**

తొర్రూర్ లో ఆదివారం చదలవాడ ఉపేందర్ అనే వ్యక్తి ప్రభుత్వ వ్యవసాయ సంస్థల నుండి అక్రమ మార్గాల ద్వారా పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు సేకరించి రైతులకు సబ్సిడీపై పంపిణీ చేయడానికి ఉన్న విత్తనాలను అక్రమంగా బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నట్లు వచ్చిన పక్క సమాచారంతో తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ తన స్టాఫ్ తో ఎరువులను స్వాధీనం చేసుకున్నారు. టీఎస్ 24 ఒకటి 2001 అశోక్ లేలాండ్ బండి డ్రైవర్ బానోత్ సురేష్ తో పాటు విత్తనాలను తరిగొప్పుల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం సురేష్ మరియు బచ్చన్నపేట ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం శ్రీనివాసరెడ్డి నుండి తక్కువ ధరకు ఎనిమిది వేలకు కొనుగోలు చేసి దానిని నరసరావుపేటలో 12 వేలకు శేషాద్రి అనే వ్యక్తికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న విత్తనాలను స్వాధీనం పరుస్తున్నారు. సంబంధించి తొరూర్ పోలీస్ స్టేషన్లో సి ఆర్ నెంబర్ 162 బై 2025 యుఎస్ 318(4) త్రీ వన్ సిక్స్ టు బిఎన్ఎస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తును చేస్తున్నారు పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు 106 బ్యాగులు ఒక్క బ్యాగు 60 కిలోల పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు. 29 ఖాళీ సంచులు 30 కిలోలు ప్రభుత్వం ద్వారా జారీ చేయబడింది. ఎస్సై జి ఉపేందర్ కేసు నమోదు చేసుకొని చదలవాడ ఉపేందర్ తొర్రూర్, శ్రీనివాస్ రెడ్డి ఆగ్రోస్ ఏజెంట్ బచ్చన్నపేట సురేష్ ఏజెంట్ ఆగ్రో ప్లైక్ సేవా కేంద్రం తరిగొప్పుల భూక్య వీరన్న డ్రైవర్ బానోత్ సురేష్ డ్రైవర్ నిందితులను అరెస్టు చేసినారు. శేషాద్రిని పట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు ఎస్సై జి ఉపేందర్ తెలిపినారు. ఇట్టి విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేక ఐపీఎస్ తోరూర్ పోలీస్ స్టేషన్ సందర్శించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్లాక్ మార్కెట్కు తరలించే విత్తనాలను పట్టుకున్న ఎస్సై జి ఉపేందర్ ను తోరూర్ పోలీస్ సిబ్బందిని అభినందించారు.



# అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ గా శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ వేడుకలు

**వేడుకలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానం.. శాశ్వతమైన ధర్మం**

**హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి**

**కరీంనగర్ బ్యూరో సమయజ్యోతి**

కరీంనగర్ పట్టణంలోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ (15) వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వార్షికోత్సవ వేడుకల్లో, పూజ కార్యక్రమాల్లోపాల్గొన్నారు. శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ భారతి స్వామి ఆధ్వర్యంలో

ఉదయం 4 .30గంటలకు శ్రీలక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్య హవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మీ గణపతి హెూమము, రుద్ర సహిత చండీ హెూమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలకు హాజరైన సమస్త భక్తులను ఉద్దేశించి జగద్గురువులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి మాట్లాడారు.

సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానమని, దీనిలో సత్యం , ధర్మం , సేవ, త్యాగం, ప్రేమ వంటి సద్గుణాలు ఉన్నాయని, ఈ ధర్మాన్ని ఆచరించడం ద్వారా , మనం మంచి జీవితాన్ని గడపగలుగుతామని, సమాజానికి ఉపయోగపడతామని శ్రీశ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి



అన్నారు.
సనాతన ధర్మమే శాశ్వతమైన ధర్మమన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం అంటే మనం ప్రతిరోజు సద్గుణాలను మన జీవితంలోకి తీసుకురావడం లాంటిదన్నారు. మనం సత్యం మాట్లాడాలి, ధర్మం పాటించాలి, సమాజానికి సేవ చేయాలి, త్యాగం చేయాలి, ప్రేమతో ఉండాలన్నారు. సనాతన ధర్మం గొప్పతనం ఏమిటంటే అది ఒక శాశ్వతమైన సత్యాన్ని ప్రతిబింబించే ధర్మమన్నారు. సనాతన ధర్మం అన్ని





మతాలు, సాంప్రదాయాల కంటే గొప్పదని పేర్కొన్నారు. సనాతన ధర్మం కేవలం నమ్మకం కాదు ఒక జీవన విధానం అని తెలిపారు. నేటితరం తల్లిదండ్రులను గౌరవించాలని, దేవాలయాలను సందర్శించాలని, సన్మార్గంలో నడవాలని, ధర్మాన్ని రక్షించాలన్నారు

# ట్యాంకు చుట్టూ చెట్లు ఇలా నీరు తాగేది ఎలా పట్టించుకోని అధికారులు

**చండూరు జూన్ 1 (సమయజ్యోతి):**



నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలోని భవాని శంకర్ నగర్ ఏడవ వార్డులో బడేమీయ ఇంటి ముందు ఉన్న కృష్ణ మంచినీటి ట్యాంక్ చుట్టూ కంప చెట్లు, జిల్లేడు చెట్లు పెరిగిపోయాయి. ట్యాంకులోని నీరు పట్టుకోవడానికి ఇబ్బందికరంగా ఉన్నది అని కాలనీవాసులు తెలియజేయడం జరిగింది. తాందారి యాదయ్య మాట్లాడుతూ ట్యాంకు చుట్టూ కంపచెట్లు, జిల్లేడు చెట్టు మొలిసి ఆ చెట్ల ఆకులు గాలికి ట్యాంక్ లో పడటం అదే నీరు తాగడం ద్వారా ఇక్కడ ప్రజలు అనారోగ్యపాలు కావడం జరుగుతుంది. ఈ ట్యాంక్ లోకి వారం పది రోజులకు ఒకసారి నీరు వస్తుంటాయి, ఇక్కడ ప్రజలు ప్రైవేట్ ఆటోలో వద్ద వాటర్ కొనుగోలు చేసి త్రాగుతున్నారు. పక్కనే మరొక ట్యాంకు శిథిలావస్థలో ఉన్నది దాని చుట్టూ నీరు నిలిచిపోయి దోమలు, ఈగలు పెరిగిపోతున్నవి. రాబోవు రోజుల్లో వర్షాలు కురిసి చెట్లు పెరిగి ట్యాంకు చెట్టు మురుగు కాకముందే మున్సిపల్ సిబ్బంది ఇక్కడ చెట్లు తొలగించి ట్యాంకు సమీపంలో పెద్దమురుగు కాలువ ఉండడం విశేషం. ఈగలు దోమలు పెరగకుండా ముందస్తుగా ట్యాంక్ పరిసరాలలో శుభ్రం చేసి బ్లీచింగ్, దోమల నివారణ మందులు పిచికారి చేయాలి. కాలనీవాసులు సరిపడా నీరు అందే విధంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని వారు తెలియజేయడం జరిగింది.



# మున్సిపల్ కేంద్రంలో రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చండూరు జూన్ 1 (సమయజ్యోతి):**

చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం, మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇట్టికార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సజావుద్దిన్, పల్లె వెంకన్న,ట్రస్మ అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కావలి ఆంజనేయులు,కోడి గిరిబాబు, కలిమికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, జావేద్, అబ్బనబోయిన లింగయ్య, బూతరాజు ఆంజనేయులు, మేకల వెంకన్న , రాములు, లక్ష్మణ్, సైదులు,రాజు, గండు వెంకట్ గౌడ్ , రామ్మూర్తి, బొమ్మర యాదయ్య, కల్లెట్ల మారయ్య, ఎలక్షన్, జాన్ రెడ్డి,బీమనపల్లి శేఖర్, పంగ రామకృష్ణ, పున్నా ధర్మేందర్, కట్ట బిక్షం, కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పుల్లారెడ్డి, మేకల సాగర్ రెడ్డి, మహిళా నాయకులు పందిరి రాధ,కారింగు పల్లవి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కోమటిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

## - బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

**సమయజ్యోతి ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో జూన్ 01**

ఉమ్మడి నల్లగొండ జిల్లా నల్లగొండ ఉమ్మడి జిల్లా ముద్దు బిడ్డ,భువనగిరి మొదటి పార్లమెంట్ సభ్యులు, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బర్రె జహంగీర్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజగోపాల్ రెడ్డి భువనగిరి ప్రథమ పార్లమెంట్ సభ్యునిగా శాసనమండలి సభ్యునిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో,నమ్మిన కార్యకర్తకు వెన్నంటి ఉండి ఆపద సమయంలో అన్నా అంటే నేనున్నానని ధైర్యం ఇచ్చే నిస్వార్థ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భవిష్యత్తులో ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీలో పదోన్నతి పొందాలని నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో కార్యకర్తలకు ఎప్పుడు సహకరించాలని కోరుకుంటూ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్,ఎండి కరీం,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# దారారం గ్రామంలో రెండవ రోజు ఘనంగా బొడ్రాయికి పూజలు

**లింగాల , జూన్ 1, సమయజ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లాలోని లింగాల మండల పరిధిలోని దారారం గ్రామంలో ఆదివారం ఆంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు బొడ్రాయి కోటమశమ్మ దేవతలకు ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. బైండ్ల వారితో బొడ్రాయి దగ్గర కోట మైసమ్మ దగ్గర అంగరంగ వైభవంగా ఆటపాటలతో గ్రామంలోని చిన్నారి నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ పాల్గొని ఎంతో ఉత్సాహంగా బొడ్రాయి దగ్గర ప్రదర్శనలు చేసి పూజలు నిర్వహించారు. మహిళలు ఎంతో ఆనంద ఉత్సవాలతో గ్రామం బొడ్రాయి దగ్గర బొడ్డెమలతో ప్రతి ఒక్కరూ కొత్త దుస్తులు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం హెూమంలో పాల్గొన్న దంపతులు అందరూ బొడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి గ్రామ దేవత బాగుంటే గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉంటారని అందరూ భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లావుడియా కవిత శ్రీనివాసులు. అశోక్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు. మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు. ప్రజా ప్రతినిధులు. గ్రామం యువకులు తదితరులు పాల్గొన్నారు



# ముస్తఫా నగర్ ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం

**బయ్యారం,సమయజ్యోతి, జూన్ 1.**

బయ్యారం మండలం కేంద్రంలోని ముస్తఫా నగర్ వాసులు వనభోజనాల కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక బయ్యారంలోని దామర చెరువు దగ్గర ఉన్నటువంటి గాజులబోడు ఆవరణలోకి వన భోజనానికి వెళ్లారు. ఈ సందర్భంగా ముస్తఫా నగర్ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ముస్తఫా నగర్ తో పాటు బయ్యారం మండల ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు... ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ పెద్దలు, మహిళలు, యూత్ మరియు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని డీజే డాన్స్ లతో ఆటపాటలతో ఎంజాయ్ చేశారు...



# అన్ని దానాలలో కెల్లా అన్న దానం గొప్పది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 01(సమయజ్యోతి):**

అన్ని దానాలలో కెల్లా అన్న దానం గొప్పదని సామజిక కార్యకర్త మామిడి పరంధాములు అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో దురాజ్ పల్లి లో ని శ్రీ వివేకానంద వృద్ధాశ్రమంలోపెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన కీ. శే. ఐతరాజు చెన్నయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వివేకానంద వృద్ధాశ్రమం లోని సుమారు 80 మంది వృద్ధులకు మహిళలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వివేకానంద వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సవరాల సత్యనారాయణ మాట్లాడుతూ కీ. శే. చెన్నయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా మా వృద్ధాశ్రమం లో మా వారికి భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న. ఆకలిగొన్న వారికి ఈ విధంగా వర్ధంతులు జయంతులు, పుట్టినరోజు లు, పెళ్లి రోజులు జరుపుకొని వారి ఆకలి తీర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాగే ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఆకలితో ఉన్నవారికి కడుపు నింపాలని వారు కోరారు. దేశంలో ఎంతో మంది అన్నం దొరకక ఆకలితో అలమటిస్తున్న అనాదలకు ఈ లాంటి కార్యక్రమం ద్వారా ఆకలి తీర్చిన వారమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భార్య ప్రవీణ, ప్రసన్న,శివ కిరణ్,సి హెచ్ అంజయ్య, బోళ్ల ఆంజనేయులు,ఎస్. జగదీష్,ఖమ్మంపాటి రాము,రణపంగ వెంకన్న ,మామిడి శంకర్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# సిలిండర్ పేలి బొలెరో వాహనం దగ్ధం

**నవాబుపేట,, జూన్ 1, సమయజ్యోతి**

మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ అడవిలో ఆదివారం ఉదయం బొలెరో వాహనం దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా వాహనంపై ఉన్న సిలిండర్ కు కరెంట్ సరఫరా కావడంతో ప్రమాదం చోటు చేసుకుంది. సిలిండర్ పేలుడుతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధమైంది.కోడంగల్ నియోజకవర్గంలోని కోస్గి దగ్గరలో గల ముస్రీషా గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం ఫతేపూర్ మైసమ్మ మొక్కు తీర్చుకునేందుకు బొలెరో వాహనంలో వస్తుండగా మైసమ్మ గుడికి దగ్గరలో రోడ్డుపై గ్యాస్ సిలిండర్ పేలి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దాంతో బొలెరో వాహనం పూర్తిగా కాలిపోయింది. సిలిండర్ పేలుడు శబ్దానికి భయకంపితులైన వాహనం యజమాని నరేష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు వెంటనే వాహనంలో నుండి బయటకు దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే అగ్ని మాపక సిబ్బంది ఫైరింజన్ తో వచ్చి మంటలను ఆర్పారు.

ప్రమాద సమయంలో వాహనంలోని వారంతా అప్రమత్తంగా వ్యవహరించి సురక్షితంగా బయటపడటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.



# పెద్దిరెడ్డి గణేష్ కు ఎన్టీఆర్ అవార్డు ప్రధానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 01(సమయజ్యోతి ):**

గత 3 దశాబ్దాలుగా మనం వికాస వేదిక ద్వారా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, తన స్వీయ రచన ద్వారా చేసిన సాహితీ సేవలకు గుర్తింపుగా సూర్యాపేటకు చెందిన సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ ఎన్టీఆర్ స్మారక అవార్డును అందుకున్నారు. విజయ వాడకు చెందిన ప్రముఖ సాహితి సాంస్కృతిక సంస్థ ఎక్సరే ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన తెలుగు రాష్ట్రాల ప్రముఖులకు ఎన్టీఆర్ స్మారక అవార్డులను ప్రధానం చేస్తుంది.అందులో భాగంగా శనివారం రాత్రి విజయవాడ లోని సిద్ధార్థ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ఉత్సవాల్లో పెద్దిరెడ్డి గణేష్ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఎన్టీఆర్ స్మారక అవార్డు అందుకున్నారు. ఎక్స్రే రే ప్రధాన సంపాదకులు కొల్లూరు అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తోపాటు పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా పెద్దిరెడ్డి గణేష్ చేసిన సేవలను కొనియాడారు. ఈ అవార్డుల కార్యక్రమంలో సూర్యాపేట కు చెందిన ప్రముఖులు,మిత్రులు గాలి శ్రీనివాస్ పిట్టల వెంకన్న, ఉప్పు శ్రీనివాస్, బొలి శెట్టి మధు కుమార్ తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణ, పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి అభిమానులు పాల్గొన్నారు.




# ఐపీఎల్ తరహాలో జిజేఆర్ కప్ క్రీడలు అభినందనీయం

- ఈ క్రీడలకు బహుమతుల దాతలుగా ఉన్నందుకు ఆనందంగా ఉంది
- సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 01(సమయజ్యోతి ):**






క్రికెట్లో రాణిస్తున్న యువతను ప్రోత్సహించే లక్ష్యంతో ఐపీఎల్ తరహాలో జేజేఆర్ కప్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ జి ఎం గ్రౌండ్లో నిర్వహిస్తున్న జేజేఆర్ కప్ క్వాటర్ ఫైనల్స్ ను ఆమె టాస్ వేసి ప్రారంభించి మాట్లాడారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో క్రీడలకు పెద్దపీట వేశారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్ యువతను క్రీడల్లో ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారన్నారు. యువత ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకొని తమ క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవాలన్నారు. పెద్ద ఎత్తున జిజేఆర్ కప్ క్రీడలను నిర్వహిస్తున్న యువకులను ఆమె అభినందించారు. ఈ క్రీడలకు మూడవ బహుమతి దాతగా తాను, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దాతగా మా అల్లుడు తుంగ విజేష్ చంద్ర క్రీడాకారులకు అందజేయడం జరుగుతుందన్నారు. క్రికెట్లో యువకులు తమ ప్రతిభను మెరుగుపరుచుకొని రాష్ట్రానికి జిల్లాకు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పెరుమాళ్ళ శ్రీనివాస్ క్రీడల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో గేదె మృతి

- లాబో దిబోమంటున్న రైతు దంపతులు

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-01సమయజ్యోతి**

కరెంటు షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల గ్రామ శివారు అభ యాంజనేయ ఇండస్ట్రీస్ ముందు జరిగింది. ఆదివారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన పొన్నాల కొండయ్య రైతు తన గేదెను రోజువారీ మాదిరిగానే మేపేందుకు డి 86 కెనాల్ మార్గంలో మేత కోసం తీసుకువెళ్లగా రైస్ మిల్లు వద్ద మేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు తీగ తగిలి గేదె అక్కడిక క్కడే మృతి చెందింది. గేదే విలువ సుమారు లక్ష పైగా ఉంటుం దని బోరునా ఏడ్చుకుంటూ బాధితుడు తెలిపాడు. గత సంవత్సరం రెండు ఆవులు కూడా కరెంట్ షాక్ తో మరణించాయని అన్నారు.ఆర్థికంగా నష్టపోయిన విద్యుత్ శాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని, అలాగే నష్టపరిహారాన్ని ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు పొన్నాల కొండయ్య తన గోడు వ్యక్తం చేశారు..



# గురుకులాలను తెరవక ముందే సమస్యలను పరిష్కరించాలి

- వెంటనే బాలుర డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి
- గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్

**కరీంనగర్ సమయజ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ గురుకులాలను తెరవకముందే ఆయా గురుకులాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. జూన్ 12న విద్యార్థులు తిరిగి పాఠశాలకు వస్తున్నందున తరగతి గదుల్లో ఫ్యాన్స్, ట్యూబ్ లైట్లు, మంచాలు సరిగా ఉన్నావో లేవో చూసి వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. వాష్ రూముల్లో నల్లాలు ఏర్పాటు చేయాలి, దారిమెంటుల చుట్టూ పెరిగిన చెత్తాచెదారం గడ్డిని తొలగించాలన్నారు. అలాగే ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని ప్రిన్సిపా ల్స్ తో జూమ్ మీటింగ్ ల్లో ఎన్ని విషయాలు చెప్పినా కిందిస్థాయిలో ఫలితాలు ఉంటలేవన్నారు. ఎందుకంటే ఆయా గురుకులాల ప్రిన్స్ పాల్స్ ని అడిగితే తగినంత నిధులు లేకనే పనులను చేపించడం లేదని వారు చెబుతున్నారు. కనుక చిన్నచిన్న రిపేర్లకు నెల నెల పాఠశాలకు / కళాశాలకు, కావలసిన మెయింటెనెన్స్ నిధులను నెల నెల తప్పకుండా విడుదల చేసేలా ప్రభుత్వము, సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

అలాగే తెలంగాణ రాష్ట్రంలో బాలురకు ఒక్క డిగ్రీ కాలేజీ లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కనుక సీఎం రేవంత్ రెడ్డి ఈ విద్యా సంవత్సరం నుంచే కనీసం మూడు బాలుర డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ, గురుకులాల తల్లిదండ్రుల తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు.

# ఉదయ్ పూర్ ఐఐఎంలో సీటు సాధించిన నవాబుపేట వాసి

**చిగురుమామిడి జూన్ 01 సమయజ్యోతి**



2024 నవంబరులో దేశ వ్యాప్తంగా జరిగిన క్యాట్ ప్రవేశ పరీక్షలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని ప్రణయ్ ప్రతిభ కనబరిచగా ఈ ఏడాదిలో గత మే నెలలలో వెలువడిన ఐఐఎం ప్రవేశాల తుది ఫలితాల్లో రాజస్తాన్ లోని ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో అడ్మిషన్ సీటు సాధించాడు.ఐఐఎం సీటు సాధించడం పట్ల ప్రణయ్ ను ప్రణయ్ తల్లిదండ్రులైన బోయిని సమ్మయ్య పద్మలను గ్రామస్తులు మండలం ప్రజలు అభినందిస్తున్నారు.కాగా సమ్మయ్య ఉపాధి నిమిత్తం 20ఏళ్ల క్రితం బొంబాయి వెళ్లారు,అక్కడ కష్టపడి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ ప్రణయ్ ని చదివిస్తున్నాడు.ప్రణయ్ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐఎం ఉదయ్ పూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో అడ్మిషన్ పొందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నాడు.

# భూ భారతి రెవిన్యూ సదస్సులు తహశీల్దార్ ముద్దసాని రమేష్

భూ సమస్యలు ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**చిగురుమామిడి జూన్01 సమయజ్యోతి**



మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 3వ తారీఖు నుండి 20వ తారీఖు వరకు భూ భారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తహశీల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు.భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టంలో భాగంగా గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించబోతున్నామని,ఆయా గ్రామాలలో ప్రజలకు భూ సమస్యలు ఉన్నట్లయితే గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో సంబంధిత అధికారులకు అర్జీలను ఇచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.ఈ నెల 3న కొండాపూర్,4న చిన్న ముల్కనూర్,5,6 తేదీల్లో ఇందుర్తి,9,10 తేదీల్లో చిగురుమామిడి,11న నవాబుపేట, 12న రేకొండ,13న బొమ్మనపల్లి,16,17 తేదీల్లో సుందరగిరి,18న రామంచ,19న ముదిమాణిక్యం,20వ తేదీన ఉల్లంపల్లి గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వాహస్తామన్నారు. ఆయా గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# శ్రీ భవాని కోటి పార్థివ పంచముఖి స్పటిక లింగేశ్వర స్వామి ప్రతిష్టా మహోత్సవము

**రామచంద్రపురం: సమయజ్యోతి**

శ్రీ మదనానంద సరస్వతి స్వామి, శ్రీ కృష్ణానంద సరస్వతి స్వామి వార్ల దివ్య ఆశీస్సులతో అతిరుద్ర పారాయణ సహిత శివ పంచాయతన,శనైసచ్చర, నాగ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రామచంద్రాపురం కాకతీయ నగర్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఆలయ కమిటీ విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు జూన్ 3 మంగళవారం నుండి జూన్ 7 శనివారం వరకు కొనసాగుతాయని తెలిపారు. ఎంతో విశిష్టత గల పంచముఖ స్పటిక లింగ ప్రతిష్టా మహోత్సవములో పాల్గొని అరుదైన ఆధ్యాత్మిక ఘట్టంలో భక్తులందరూ పునీతులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# మైనర్ లకు మద్యం విక్రయాలు చేస్తున్న కనక దుర్గ వైన్స్...?

- వైన్ షాప్ లోనే మద్యం సిట్టింగ్ లు. - అంతా మా ఇష్టం...!
- చూసి చూడనట్లు అధికారులు

**బయ్యారం,సమయజ్యోతి, జూన్ 1.**

బయ్యారం మండలంలో మూడు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి నిబంధనలకు తూట్లు పొడుస్తూ గత కొన్ని రోజులుగా గడువు దాటిన బీర్ సీసాల పై ఎక్స్ పైరీ డేట్ అయిపోయినా మద్యం విక్రయాలకు పాల్పడుతూ,మద్యం ప్రియుల ప్రాణాల మీదకు తెస్తున్నట్లు పలువురు మద్యం వినియోగదరుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా 18 సంవత్సరంలు నిండని మైనర్ లకు మద్యం అమ్మకూడదని , ప్రభుత్వ, అబ్కారి శాఖ నిబంధనలు ఉన్నా అవేమి పట్టింపు లేకుండా,మండలంలో కనకదుర్గ వైన్ షాప్ లో మైనర్ బాలుడు తన స్నేహితులతో మద్యం సేవిస్తూ ఉన్నారు.దీనితో మండలంలో సిండికేట్ వైన్ షాపులలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టింపు లేక పోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సిండికేట్ వైన్ షాపులలో నిరంతరం నిఘా పెట్టిన మైనర్ లకు మద్యం అమ్మే వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# 25 సంవత్సరాల తర్వాత స్నేహా గీతం పూర్వ విద్యార్థుల కలయిక

- గత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న వైనం

**పటాన్చెరు / సమయజ్యోతి**

సంగారెడ్డి జిల్లా - పఠాన్ చేరు లోని వాణి హై స్కూల్ విద్యాలయంలో ఆదివారం నాడు సిల్వర్ జూబ్లి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. దేశ, విదేశాల్లో వివిధ ఉద్యోగాల్లో పని చేస్తున్న పూర్వ విద్యార్థులు హాజరై వారి నాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.

సుమారు1999-2000,సంవత్సర పు 25 ఏళ్ల నాటి స్నేహితులు కలిసి వారు విద్యార్థి దశలో చేసిన చేష్టలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఈ విద్యాలయంలో చదవుకుని ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు,జ్ఞాపకాలకు వయసుతో ఏం సంబంధం లేకుండానాటి చిన్ననాటికబుర్లు నెమరువేసుకుంటూ రోజంతా సంతోషంగా గడిపేశారు. క్లాస్ మేట్స్ అందరి కళ్లలో ఆ నాటి యంగ్ మెరుపులు మళ్లీ మెరిశాయి. ఉత్సాహం ఉరకలు వేసింది. అందరిలో ఎంతో తృప్తి, ఇన్నాళ్లకు కలుసుకున్నామన్న ఆనందం ప్రతి ఒక్కరిలో పెల్లుబికింది. చిన్ననాటి కబుర్లే కాదు, ఆ తరువాత ఎవరి ప్రయాణం ఎలా జరిగింది, ఉన్నత చదువులు, ఉద్యోగం, కాలచక్ర భ్రమణం ఎవరెవరిని ఏ తీరానికి తీసుకువెళ్లిందీ ఒక్కోరు ఒకరు చెబుతూసంతోషంగా గడిపారు,

ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది ప్రిన్సిపాల్, చిన్ననాటి చదువు చెప్పిన టీచర్లు తదితరులు పాల్గొన్నారు.






# 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

## - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, జూన్ 1, సమయజ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా, పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సోమవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అతిథి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి హాజరై ఉదయం 10:00 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలంగాణ వేడుకలకు సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమా వివరాలను ఈ సందర్భంగా వివరించారు.

సోమవారం ఉదయం 9-40 గంటలకు జిల్లా ఎస్పీ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని, ఉదయం 9-45 గంటలకు జిల్లా కలెక్టర్ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలంగాణ ఆవిర్భావ వేడుకల జిల్లా ముఖ్య అతిథి జి చిన్నారెడ్డి గారు ఉదయం 9 గంటల 50 నిమిషాలకు తెలంగాణ ఆవిర్భావ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఉదయం 9-52 గంటలకు అక్కడే ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నము వద్ద అమరవీరులకు పుష్పగుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటిస్తారని,

తదనంతరం ఉదయం 10-00 గంటలకు ముఖ్య అతిథి గారు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని చెప్పారు. 10-05 గంటలకు పోలీసుల కవాతు నిర్వహణ ఉంటుందని,ఉదయం 10-15 గంటలకు ముఖ్య అతిథి జిల్లాలో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ జిల్లాను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు.

11-00 గంటలకు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు ఉంటాయని, ఉదయం 11:30 గంటలకు వందన సమర్పణ తో కార్యక్రమం ముగుస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలియజేశారు.

జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, పాత్రికేయులు ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అత్యంత ఘనంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.

# జూన్ 6న, డా, బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వాన పత్రిక

## ముఖ్య అతిథిగా :ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు / సమయజ్యోతి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీలో ఈ నెల 6వ తేదీన నిర్వహించ తలపెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందించిన అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు. భవిష్యత్తు తరాలకు మహనీయుల ఆశయాలను అందించాలన్న లక్ష్యంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు.



# నేటి ప్రజావాణి కార్యక్రమం వాయిదా

## నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**నాగర్ కర్నూల్, జూన్ 1, సమయజ్యోతి**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల నేపథ్యంలో నేడు (సోమవారం) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

తిరిగి జూన్ 09వ తేదీ నుండి ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా కోరారు.

# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడి ఘనంగా జన్మదిన వేడుకలు

**రామాయంపేట సమయజ్యోతి**

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షుడు కోటి యుగంధర్ రావు జన్మదిన వేడుకలు రామాయంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి చౌదరి సుప్రభాత్ రావు,స్వగృహంలో ఆదివారం రోజున,చౌదరి సుప్రభాత్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అల్లాడి వెంకటేష్ చింతల స్వామి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దారం,సంతోష్ తొంటవల్లి యాదగిరి,రేవల్లి వినయ్ సాగర్,దోమకొండ యాదగిరి చిలుక విరాట్,కమల్ చింతల నరేష్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మన్నెలు పొందుతున్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు కోటి యుగంధర్ రావు, ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు అన్నారు..అనంతరం కోటి యుగంధర్ రావు,మాట్లాడుతూ నా,జన్మదిన వేడుకలకు హాజరైన నాతోటి సీనియర్ నాయకులకు కార్యకర్తలకు,రామాయంపేట పట్టణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు ఆయన తెలిపారు.



# దేపావత్ రవి మృతి బాధాకరం రవి మృతి పార్టీకి తిరనిలోటు

## - పరామర్శించిఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**పెద్ద అడిశర్లపల్లి జూన్ 01 సమయజ్యోతి**

పి.ఏ.పల్లి మండలం పెద్దగటు గ్రామానికి చెందిన దేపావత్ రవి మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పెద్దగటు గ్రామంలో రవి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రవి మృతి పార్టీకి తిరనిలోటు అని ఆయన అన్నారు.రవి కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటాం అని ఆయన భరోసా ఇచ్చారు.రవి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు.ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నరేందర్, బాలాజీ నాయక్, నరసింహ, దామోదర్, కృష్ణారెడ్డి, గోలి గిరి, మహేందర్, రవి, ఎర్ర గిరి, మాన్యా నాయక్,నాగరాజు, జబ్బర్, బాలు, తులసి రామ్, ప్రసాద్, వెంకన్న, కోటేష్, పిఏ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.





# జూన్ 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

## - బయ్యారం తహశీల్దార్ నాగరాజు

**బయ్యారం,సమయజ్యోతి, జూన్**



మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ సిహెచ్.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు.

గ్రామాల ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చండూరు/మునుగోడు జూన్ 1 (సమయజ్యోతి):**

ఆదివారం రోజు మునుగోడు శాసనసభ్య లు రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉదయం మునుగోడు పట్టణంలోని శివరామ ఆలయంలో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయం జన్మదిన సందర్భంగా వేద పండితుల ఆశీర్వచనం చేయడం జరిగింది. అనంతరం క్యాంప్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మొత్తం కోలాహలంగా మారింది.





# బొడ్రాయి పండుగ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**సమయజ్యోతి రామన్నపేట మండలం జూన్ 1**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో బొడ్రాయి పండుగ మరియు ఎల్లమ్మ పండుగల వార్షికోత్సవమునకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామదేవతల ఆశీస్సులు మునిపంపుల గ్రామం పై ఉండాలని గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు గాదె పారిజాత ముకుందం, సాల్వేర్ అశోక్, ఎండి అమీర్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, మాజీ సర్పంచ్ డోగిపర్తి జానకి రాములు,గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ల అశోక్, నాయకులు మామిడి పద్మా రెడ్డి, మామిళ్ల కుమార్, బొలుగుల కృష్ణ, వర్కల రమేష్, గంగాధర శ్రీను, మేకల రాములు, నల్ల సైదులు, కిన్నర మహేష్, తాళ్ల క్రాంతి, కర్రె శీను తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**సమయజ్యోతి రామన్నపేట మండలం జూన్ 1**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలమల్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి పండ్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్క యాదయ్య, సంగిశెట్టి సుదర్శన్, బండ దామోదర్ రెడ్డి, పల్లపు రాములు, గోగు పద్మ వెంకటేష్,బండ సంతోష్ రెడ్డి, బొంత పాండు, వంగాల ఉపేందర్,అక్కెనపల్లి నగేష్, పబ్బు వెంకటేష్, వంగాల గోపాలు, బట్టు నరసింహ, రేఖ సైదులు, ఆగు సత్యనారాయణ, కన్నెబోయిన రవీందర్, మారసాని నరసింహ, మందడి నర్సిరెడ్డి, గోగు మల్లేష్,చల్లమల్ల యాదిరెడ్డి, చలమల్ల శ్రీనివాస్ రెడ్డి, చల్లమల్ల రామచంద్రారెడ్డి, పండుగ స్వామి, వరికుప్పల వెంకన్న, ఎర్రబోయిన కిష్టయ్య,రేఖ వెంకన్న, బొంత మల్లేష్, చల్లమల రవీందర్ రెడ్డి, బైరు హరికృష్ణ, అక్కెనపల్లి ఉదయ్, అక్కినపల్లి,పాండు, గట్టు కృష్ణ, అక్కినపల్లి గణేష్, మేడబోయిన బిక్షం, గట్టు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా రేపాక లింగస్వామి,సహాయ కార్యదర్శిగా పెండెం రవీందర్ ఏకగ్రీవం

**సమయజ్యోతి రామన్నపేట మండలం జూన్ 1**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం సిపిఐ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా రేపాక లింగస్వామి,సహాయ కార్యదర్శిగా పెండెం రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి. నర్సింహ్మా తెలిపారు.సిపిఐ పార్టీ కొమ్మాయిగూడెం గ్రామ 15 మహాసభ ఎర్ర రమేష్ ఇంటి ఆవరణలో ఆకిటి శంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా,మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ,సిపిఐ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయవలసిన అవసరం ఉందని, ఎందరో సిపిఐ కమ్యూనిస్టు యోధుల ప్రాణ,జీవిత త్యాగాల మూలంగా సిపిఐ పార్టీ ప్రజలకు ఎన్నో ఉపయోగపడే సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిందని, సిపిఐ పార్టీ పార్లమెంటులో ప్రజలకు అవసరమైన ఉపాధి కల్పించే హక్కుకై కొట్లాడి నేడు అమలవుతున్న ఉపాధి హామీ పథకాన్ని సాధించింది సిపిఐ పార్టీ మాత్రమే నని ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడానికి గాను కేంద్ర మంత్రి పదవిని సైతం ఇస్తామన్న త్యాగం చేసిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో రజాకార్లతో గెరిల్లా యుద్ధం చేసి 4000 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలను సైతం అర్పించారని కానీ నేడు తాము దేశభక్తులం అని చెప్పుకునే కొందరు మత విద్వేశాలు రెచ్చగొట్టి అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, నిజమైన దేశభక్తి అంటే ఏంటో కమ్యూనిస్టులంగా ఏనాడో నిరూపించామని, నిరూపిస్తూనే ఉన్నామని , ప్రజలకోసం , ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగాల కోసమైనా ముందుండేది కమ్యూనిస్టులు మాత్రమేనని ప్రజలు గమనించాలని వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఈ మహాసభ లో కోశాధికారిగా ఎర్ర బిక్షపతిని, ఆరుగురిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు.





# ఇందిరమ్మ కమిటీల్లో టిఆర్ఎస్ నాయకులకు చోటు కల్పిస్తే అసలైన కాంగ్రెస్ నాయకుల పరిస్థితి ఏంటి

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మాకు న్యాయం జరగడం లేదు. తొండుపల్లి నాయకుల ఆవేదన

**శంషాబాద్. జూన్ 1 సమయజ్యోతి .**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించడం లేదని. న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పరమేష్. నరసింహ యాదవ్ ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుండు పల్లి గ్రామంలో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ పటిష్టానికి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు అధిష్టాన వర్గం నుండి తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఏర్పాటుచేసిన ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ పార్టీతో సంబంధంలేని వ్యక్తులకు టిఆర్ఎస్ నాయకులను నియమించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చూడడం కోసం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ కమిటీల్లో పదవ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిని. కాంగ్రెస్ పార్టీలో చేరని పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ ను నియమించడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ పటిష్టం కోసం కృషి చేస్తూ టిఆర్ఎస్ పార్టీని ఎదిరించి నిలిచిన నాయకులకు కార్యకర్తలకు గుర్తింపు లభించడం లేదని పరిస్థితి ఇలాగే కొనసాగితే జరగబోయే పరిణామాలకు పార్టీ బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. అధికారిక కార్యక్రమాలకు సైతం టిఆర్ఎస్ నాయకులను ఆహ్వానిస్తున్నారని. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏమాత్రం గుర్తింపుని ఇవ్వడం లేదని అన్నారు. ముఖ్యంగా తుండుపల్లిలో ప్రభుత్వ పరంగా జరిగే ఇలాంటి కార్యక్రమాలకు కూడా కాంగ్రెస్ నాయకులకు అధికారులు కానీ పార్టీ నాయకత్వం కానీ సమాచారం ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వగ్ బోర్డ్ బాజీ డైరెక్టర్ మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్. పదవ వార్డు అధ్యక్షుడు తుప్పర అశోక్. పి నరసింహ. నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో యువకుల వీరంగం

**మేడ్చల్, జూన్ 1 :సమయజ్యోతి**

మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో పలువురు యువకులు మద్యం తాగి వీరంగం సృష్టించారు. కాలనీ ఇండ్ల మధ్యలో సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మద్యం తాగుతూ గట్టిగా అరుస్తూ న్యూసెన్సుకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని గుర్తించి స్థానికంగా నివాసం ఉండే సందీప్ రెడ్డి ఇదేమిటని ప్రశ్నిస్తే అతడిపై దాడికి వచ్చారు. పదిమంది వరకు అతడి పైకి దాడికి వచ్చి తోసేశారు. ఈ ఘటనలో ఆయన చొక్కా చిరిగింది. దీంతో సందీప్ రెడ్డి 100 కి ఫోన్ చేశారు. పోలీసులు వచ్చి ఘటనపై విచారణ జరిపారు.

ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. తరచుగా యువకులు ఈ ప్రాంతంలో మద్యం తాగుతూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇంట్లో మహిళలు ఒంటరిగా ఉంటే మద్యం తాగే యువకులు చేసే అల్లరికి భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో మధ్యలో బహిరంగంగా మద్యం సేవించే వారిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం XIII స్నాతకోత్సవం

**కూకట్పల్లి, జూన్01 , సమయజ్యోతి, ప్రతినిధి**

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ %శ×××% స్నాతకోత్సవాన్ని 2025 జూన్ 3వ తేదీ, మధ్యాహ్నం 2:00 గంటలకు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని జేఎన్ ఆడిటోరియంలో నిర్వహించనుంది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై సభను అధ్యక్షత వహిస్తారు. ఎ ఐ సి టి ఇ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి. సితారాం ముఖ్య అతిథిగా విచ్చేసి, వారికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు.2023%-%24 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 92,118 డిగ్రీలు మరియు 74 స్వర్ణ పతకాలు ప్రదానం చేయనున్నారు.ఈ సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో ఉపకులపతి విశ్వవిద్యాలయం ఇటీవల సాధించిన ముఖ్యమైన పురోగతుల వివరాలు తెలియజేశారు: ఎన్ఏఏసి '%ూ%ం' గ్రేడ్, ఎన్ ఐ ఆర్ ఎఫ్ 2024లో ఇంజినీరింగ్ విభాగంలో 88వ ర్యాంకు. 87 కళాశాలలకు యు జి సి స్వయం ప్రతిపత్తి హోదా మంజూరు.

29 ఓయులు కుదిరినవి, వీటిలో 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలతో భాగస్వామ్యం. %=%25 నూతన పాఠ్య ప్రణాళిక 2025%-%26 విద్యా సంవత్సరం నుండి అమల్లోకి రానుంది. 11.07 కోట్ల విలువైన పరిశోధన గ్రాంట్లు (ఎం ఇ ఐ ఐ టి వై, యు జి సి, ఎ ఐ సి టి ఇ, డి ఎస్ టి, సి ఎస్ ఐ ఆర్ సంస్థల నుండి). మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా 47 శిక్షణా కార్యక్రమాలు, 4723 అధ్యాపకులకు శిక్షణ. 25 దేశాలకు చెందిన 229 విదేశీ విద్యార్థులు వివిధ కోర్సుల్లో చదువుతున్నారు. సైబర్ సెక్యూరిటీ సెంటర్ మరియు ఉద్యమ అభివృద్ధి సెల్ ద్వారా అనేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జె ఎన్




టి యు హెచ్ ఎ ఎ అమెరికా సహకారంతో నిర్వహించిన అల్యూమ్నీ కార్యక్రమాలుబీ వారు ?184 లక్షల విరాళం అందించారు. 2024లో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్‌లో 20,000కు పైగా ఉద్యోగ అవకాశాలు, క్యాంపస్ ఇంటర్వ్యూలలో 791 విద్యార్థులకు ఉద్యోగాలు, గరిష్ఠ ప్యాకేజ్ ?26 లక్షలు వార్షికం..సిఐఐ హరితహారం అవార్డు మరియు జాతీయ సేవా పథక (%చీూ%) కు కేంద్ర ప్రభుత్వం నుండి జాతీయ అవార్డు లభించాయి.

# పదవి విరమణ సభ లో పాల్గొని సన్మానం చేసిన

## - భువనగిరి మోత్కూర్ విద్యుత్ అధికారులు ఉద్యోగుల సంఘం నాయకులు

**సమయజ్యోతి అడ్డగూడూర్ మండలం జూన్ 01**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం లో జెఏఎస్ ఫంక్షన్ హాల్ లోఆత్మకూరు మండలం లోని కాల్వ పల్లి, సింగారం గ్రామాల లైన్ మెన్ మొలుగురి నర్సయ్య అలియాస్ బందన్న గత ఇరవై రెండు సంవత్సరాలనుండి విద్యుత్ శాఖ లో వివిధ హోదాలో పనిచేసి ఈరోజు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా భువనగిరి జిల్లా, మోత్కూర్ సబ్ డివిజన్ విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా మోత్కూర్ సబ్ డివిజన్ ఏడీఈ బాలు నాయక్, ఆత్మకూర్ ఏఈ ప్రవీణ్ కుమార్ 1104 జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి, కార్యదర్శి అమర్నాథ్ వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటేష్, డివిజన్ సెక్రటరీ సత్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్ రమేష్ రెడ్డి, గోపాల్, సబ్ ఇంజనీర్ అజయ్ సబ్ డివిజన్ అధ్యక్షులు గోడిశాల వెంకన్న భువనగిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ బాలెంల దుర్గయ్య లు పాల్గొని నర్సయ్య దంపతులకు కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్బంగా నాయకులు మాట్లాడతూ విద్యుత్ ఉద్యోగి జీవితం కత్తి మీది సాము లాంటింది రాత్రి అనక పగలనక విధినిర్వహణ లో పనిచేయడం ఇటు రైతులకు, వినియోగదారులకు, డిపార్ట్మెంట్ కు వారధి గా సేవా చేయడం ఒక్క లైన్ మెన్ కే సాధ్యం అవుతుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో విద్యుత్ ఉద్యోగులు లోడి మధు, మోత్కూర్, ఆత్మకూరు సెక్షన్ లీడర్ కాటం శ్రీను, మచ్చగిరి, నాయకులు ఫోర్మెన్ సురేష్ తుప్పతి కృష్ణ మూర్తి నర్సింహా చారి ముత్యం శ్రీను, రాజు, మరియు వివిధ హోదాలో పనిచేస్తున్న ఆత్మకూర్ మోత్కూర్, గుండాల, అడ్డగూడూర్ విద్యుత్ ఉద్యోగులు, స్థానిక మాజీ ఎంపీటీసీ యాస కవిత అన్ని పార్టీ ల నాయకులు నర్సయ్య కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని నర్సయ్య దంపతులను సన్మానించారు







# ఘనంగా శ్రీనివాస్ రావు గారి జన్మదిన వేడుకలు

**నాగర్ కర్నూల్, జూన్ 1, సమయజ్యోతి**

లింగాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు రంగనేని శ్రీనివాస్ రావు జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం లో భాగంగా.మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ పెద్దలు రంగినేని శ్రీనివాస్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు,రంగినేని రామ్ రావు,బిచ్చమ్మ దంపతుల మొదటి కుమారుడు రంగినేని శ్రీనివాసరావు లింగాల మండలం అవుసలికుంట గ్రామంలో జూన్ 1 తేదీ న జన్మించారు..జనహృదయ నేత, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, నిత్యకృషీవలుడు,మనసున్న మన నేత మాజీ సింగిల్ విండో అధ్యక్షులు,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవుసలి కుంట వాసి రంగినేని శ్రీనివాసరావు కి జన్మదిన శుభాకాంక్షలు..నిరుపేదలకు అండగా నిలుస్తూ వారి అభ్యున్నతి పై తోడ్పాటు అందిస్తున్న నేత.బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు పిలిస్తే పలికే ప్రజా నాయకుడు,ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ నల్లమల్ల ప్రాంతంలోని గిరిజన ప్రాంతమైన లింగాల మండల సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముద్దుబిడ్డ శ్రీనివాస్ రావు ,ఆపదలో ఉన్న వారిని ఆదుకునే సహృదయపరుడు అందరికీ ఆదర్శప్రాయుడు రంగినేని శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు..అవుసలి కుంట గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న అందరి నాయకుడు.మారుమూల ప్రాంతమైన లింగాల మండలంలో కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపి ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ గెలుపునకు ప్రధాన పాత్ర పోషించిన మహోన్నత నాయకుడు.లింగాల మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తున్న అపరచాణిక్యుడు.సాధారణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుంచి మొదలుకొని నాయకులు, ప్రజాప్రతినిధుల ప్రజలలో మంచి నాయకుడిగా ఎదుగుదలకు పునాది వేస్తున్న రాజకీయ కోవిదుడు..కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపై తెచ్చి లింగాల మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధనకు పావులు కదుపుతున్న రాజకీయ వ్యూహకర్త శ్రీనివాస రావు ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ ఎటువంటి రాజకీయపేక్ష లేకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేస్తూ,పార్టీలకతీతంగా అందరి అభిమానాన్ని చురకన్న అజాతశత్రువు.రాజకీయాల్లో గెలుపోటములు సహజమని గెలుపుకు పొంగకు ఓటమికి కుంగకు అని కాంగ్రెస్



పార్టీలో ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసాన్ని, ప్రేరణను కలిగిస్తున్న రాజకీయ గురువు రంగినేని శ్రీనివాసరావు రాజకీయాల్లో అనుభవశాలి విపక్షాల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ వ్యూహ రచనలో దిశాలి రంగినేని శ్రీనివాసరావు రాజకీయ పదవులను ఆశించకుండా నిస్వార్థంగా కాంగ్రెస్ పార్టీ కి పనిచేస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న ప్రజల మనిషి రంగినేని శ్రీనివాసరావు కాంగ్రెస్ కుటుంబ పెద్దగా ఉండి మండలంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యుల్లో సఖ్యత పెంచుతూ అందరిచే అభిమానాన్ని,గౌరవాన్ని పొందుతున్న మనసున్న మారాజు..రంగినేని శ్రీనివాసరావు గారి పుట్టినరోజు లింగాల మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు పండుగ రోజు గా భావిస్తూ కేక్ కట్ చేసి, బాణసంచారాలు పేలుస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న.మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ, పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ సభ్యులు జనార్ధన్, నియోజకవర్గం ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్,మండల మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, భారీ,ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పార్టీ నాయకులు ఉల్లంగొండ్ల రాజు, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, దారారం మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీశైలం, అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మూడవత్ వెంకటేష్ స్థానిక తదితర నాయకులు అన్ని గ్రామాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బండ సోమవారం గ్రామంలో శ్రీ అభయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





## ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ కటిక జంగయ్య

భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున గ్రామ వాస్తవ్యుడు శ్రీ అభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్. బి మహేష్ ఎం డి, డిఎన్ బి,అనేస్తియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ సర్పంచ్ కటిక జంగయ్య యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ డాక్టర్ మహేష్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత చదువుల కొరకు హైదరాబాద్ కి వెళ్లి ఒక డాక్టర్ గా పట్టా పొంది సొంతంగా అభయ హాస్పిటల్ ఏర్పాటు చేసుకుని కార్పొరేట్ స్థాయిలో గ్రామ మరియు జిల్లాలో మంచి వైద్యం అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న డాక్టర్ మహేష్ కు అభినందనలు తెలిపారు. అనంతరం డాక్టర్ బి మహేష్ మాట్లాడుతూ నా సొంత గ్రామమైన బండ సోమారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా గ్రామ ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని మరియు అతి తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందిస్తానని తెలిపారు. అవసరం ఉన్నవారికి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బూరుగు లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల మాస అశోక్, బాలరాజు వంగపల్లి, సురేష్,పల్లపు రవి, సంతోష్ రెడ్డి, వెంకటేశం, డాక్టర్ బి. లవన్ కుమార్ డ్యూటీ డాక్టర్, ఆర్. శివకుమార్ ఐ సి యూ తెరపిస్ట్, సిస్టర్స్ అనిత, గీత, మేనేజర్స్ భాను, శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు.

## - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట, జూన్ 1( సమయజ్యోతి ప్రతినిధి)

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము తేదీ 2-6-2025 రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.




# నేడు మహబూబ్ నగర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..

## -జిల్లా డిసిసి కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ..

## -డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్..

దేవరకద్ర, జూన్ 1 సమయజ్యోతి



మహబూబ్ నగర్ లో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా డిసిసి కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివారం జిల్లా డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) తెలిపారు. ప్రజా పరిపాలనలో భాగంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు పురస్కరి ంచుకొని ఈ పతాక ఆవిష్కరణ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిసిసి కార్యాలయం వద్ద ఉదయం 7:40లకు జరుగు ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లా, పట్టణ, అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో డిసిసి కార్యాలయం వద్దకు తరలి రావాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు.

# ప్రపంచ సైక్లింగ్ దినోత్సవ సందర్భంగా మక్తల్ లో ఘనంగా సైకిల్ ర్యాలీ

## - జండా ఊపి ప్రారంభించిన జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, ఎస్పై భాగ్యలక్ష్మి రెడ్డి , జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్ లు






మక్తల్, జూన్ 1

సమయజ్యోతి





సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు పంకజ్ సింగ్, మణిందర్ పాల్ సింగ్ఆదేశాల మేరకు,( ప్రపంచ సైక్లింగ్ దినోత్సవం జూన్ 3ను,) పురస్కరించుకొని. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో జూన్ 1న ఆదివారము సైకిల్ దినోత్సవాన్ని జరుపుకోవాలని తెలంగాణ సైకిలింగ్ అధ్యక్ష కార్యదర్శులు పి మల్లారెడ్డి బి. విజయ్ కాంత్రావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ,ప్రధాన కార్యదర్శి బి .గోపాలం ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని నల్లజానమ్మ దేవాలయం నుండి మక్తల్ పట్టణ పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు 50 మంది బాల బాలికలు సైకిళ్లతో, క్రీడా దుస్తులు, హెల్మెట్ ధరించి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, ఎస్పై భాగ్యలక్ష్మి రెడ్డి , జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం చాలా సంతోషమని సైకిల్ తొక్కడ మూలంగా సంపూర్ణ ఆరోగ్యంగా శరీరంలోని అన్ని అవయవాలు చక్కగా పనిచేస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్, బి . గోపాలం, జిల్లా అత్తిలెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. నరసింహ గౌడ్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, పిడి, పీఈటీలు విష్ణువర్ధన్, రమేష్ కుమార్, రాఘవేందర్, దామోదర్వ, మీనా కుమారి, సమత, అంజలి, మీనాక్షి, క్రీడాకారుల తల్లిదండ్రులు ఉమామహేశ్వరి ,సంపత్, రాజు ,రాము ,150 మంది బాల బాలికలు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు...

## -దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయి..

దేవరకద్ర, జూన్ 1

సమయజ్యోతి



దేవరకద్ర మండల ప్రజలకు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేవరకద్రలో ఆయన ఆదివారం మాట్లాడారు. సోమవారం జరుగు ఈ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపు నిచ్చారు.

# ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నేటి కార్యక్రమం వివరాలు .....

మక్తల్, జూన్ 1

సమయజ్యోతి



జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా" వాకిటి శ్రీహరి కార్యక్రమం వివరాలు సోమవారం ఈ క్రింది విధంగా ఉన్నాయి. 2వ తేదీ సోమవారం ఉదయము 07:45 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం. ఉదయము 08:20 గంటలకు మున్సిపల్ కార్యాలయము, మక్తల్ నందు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం. ఉదయము 08:35 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మక్తల్ నందు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం.ఉదయము 08:40 గంటలకు మార్కెట్ కమిటీ కార్యాలయం మక్తల్ నందు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం. ఉదయము 09:00 గంటలకు తాసిల్దార్ కార్యాలయం మక్తల్ నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరిం చుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం. ఉదయము 09:30 గంటలకు వ్యవసాయ అధికారి కార్యాలయము మక్తల్ నందు నూతన వరి వంగడాల విత్తనాలను రైతులకు పంపిణీ కార్యక్రమం. ఉదయం 10:00 గంటలకు వార్డు నం.01, మక్తల్ పట్టణము నందు నూతనముగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం. ఉదయం 10:30 గంటలకు వార్డు నం.10, మక్తల్ పట్టణము నందు నూతనముగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం. ఉదయం 11:30 గంటలకు ఆలంపల్లి గ్రామము, కృష్ణ మండలము నందు నూతనముగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం. మధ్యాహ్నము 12:30 గంటలకు మాగనూర్ పట్టణము నందు నూతనముగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం. 01:30 గంటలకు ఎడవెల్లి గ్రామము, ఉట్కూర్ మండలము నందు నూతనముగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం. 02:30 గంటలకు లంకాల గ్రామము, నర్వ మండలము నందు కోయిల్ సాగర్ ఫేజ్ 1 పంపు హౌజ్ నుండి నీటిని విడుదల కార్యక్రమము. 03:15 గంటలకు నాగిరెడ్డి పల్లి గ్రామము, నర్వ మండలము నందు నూతనముగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం. 03:45 గంటలకు బెక్కర పల్లి గ్రామము, నర్వ మండలము నందు నూతనముగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు షెడ్యూలు ఖరారు అయింది . కావున...ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, NSUI, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## - ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

నారాయణపేట, జూన్ 1 సమయజ్యోతి

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.



# కోరిన కోరికలు తీర్చే బురాన్ సాహెబ్ దర్గా...

-నేడు జీన్గరాలలో సాహెబ్ ఉర్సు మహొత్సవం..

-అశ్వం పై స్వామి గంధం ఊరేగింపు..

-ముస్తాబైన జీన్గరాల..

**దేవరకద్ర, జూన్ 1 సమయజ్యోతి**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం జీన్గరాలలో కొలువుదీరిన బురాన్ సాహెబ్ దర్గాను కోరిన కోరికలు తీర్చే దైవంగా గ్రామస్తులు భావిస్తారు. గ్రామ సమీపంలోని ఊర గుట్టపై వెలసిన సాహెబ్ దర్గాను గ్రామస్తులు తమ ఇలవేల్పు దైవంగా కొలుస్తారు. అంతటి విశిష్టత గల సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే సాహెబ్ ఉర్సు వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. సాహెబ్ ఉర్సు వేడుకలను గ్రామస్తులంతా కలిసి ఐకమత్యంగా నిర్వహించుకోవడం విశేషం. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా సాహెబ్ ఉర్సు వేడుకలకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. సాయి దర్గాకు, సమాధికి రంగులు వేసి ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయ మానంగా అలంకరి ంచారు. ఈ సందర్భంగా ఉర్సు మొదటి రోజు సోమవారం సాయంత్రం 3 గంటలకు అశ్వంపై గ్రామ పురవీధుల గుండా గ్రామ సమీపంలోని దేవుని భావి వద్దకు ఊరేగింపు నిర్వహిస్తారు. సన్నాయి వాయిద్యాలు,డప్పు, బ్యాండ్ వాయిద్యాల మధ్య సాహెబ్ గంధం ఊరేగింపు ముందుకు కదులుతుంది. గ్రామ సమీపంలోని దేవుని బావి వద్ద నుండి సాహెబ్ గంధాన్ని మళ్లీ అశ్వంపై తీసుకొని దర్గా వద్దకు ఊరేగింపుగా వస్తారు. ఈ ఊరేగింపుకు గ్రామస్తులు అడుగడుగునా ఘనంగా స్వాగతం పలుకుతారు. యువకులు కోలాటాలు వేయగా, మహిళలు బొడ్డెమ్మలు వేస్తూ ఊరేగింపు పాల్గొంటారు. గంధం వచ్చే మార్గంలో నిండుకుండ నీళ్లు చల్లి ఘనంగా పలుకుతారు. సాహెబ్ ఉర్సు వేడుకలకు హాజరైన భక్తులకు రాత్రి 8 గంటలకు అన్న వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాలు, వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో జీన్గగ రాలకు తరలివస్తారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై సాహెబ్ కృపకు పాత్రులు కావాలని బురాన్ సాహెబ్ దర్గా కమిటీ చైర్మన్ పి.రమేష్ గౌడ్, కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, పీర్ల సవారి నిర్వాహకులు కోరారు.





# నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ పర్యటన...

-దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి..

**దేవరకద్ర, జూన్ 1 సమయజ్యోతి**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని ఆయా మండలాలలో సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధు సూదన్ రెడ్డి (జిఎంఆర్) పర్యటిస్తు న్నట్లు దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 7:30 గంటలకు తెలం గాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సంద ర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. అలాగే 9:00 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొం టారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారితో కలిసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తా రన్నారు. 11:30 గంటలకు దేవరకద్ర మండలం మినిగోని పల్లి లో తెలుగు విజయమ్మ కొత్త ఇల్లు (ఇందిరమ్మ ఇంటి) ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి కోరారు.

# కొమురవెల్లి దేవస్థానానికి లక్షా నూట పదహారు రూపాయలు విరాళం అందించిన అముర వేణు...

**బచ్చన్నపేట జూన్ 1 సమయజ్యోతి ప్రతినిధి**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త, యువ నాయకుడు అముర వేణు దైవ భక్తి చాటుకున్నారు. అముర వేణు వారి కుటుంబం తో కలిసి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని స్వామి వారి సేవ లో లక్షా నూట పదహారు రూపాయలు విరాళం గా సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుకున్న మొక్కులు తీర్చే కొమురవెల్లి మల్లన్న గుడి కి దైవభక్తితో లక్ష రూపాయలు విరాళంగా అందించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. తన వంతు సాయంగా గ్రామంలో, మండలంలో ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో దైవం కల్పించిన దానిలో తన వంతుగా ప్రజలకు ఎంతో సహాయపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు అమురా రాజయ్య అనసూయ, ఇవోఅన్నపూర్ణ, బుద్ధి శ్రీనివాస్,ప్రధాన అర్చకులు మల్లికార్జున్ , యువ నాయకుడు పద్మ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఓల్డ్ బోయినపల్లి లో తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ మరియు వ్యాన్ డ్రైవర్స్ సమావేశం.





**ఓల్డ్ బోయినపల్లి, సికింద్రాబాద్ సమయజ్యోతి (ప్రతినిధి)**

ఆదివారం రోజు ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ లో తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ మరియు వ్యాన్ డ్రైవర్స్ సమావేశం కార్యాలయంలో జరిగింది. ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ గారి సహకారంతో గత కొన్ని రోజుల క్రితం KT రామారావు గారు బి. ఆర్. స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు చేతుల మీదుగా డ్రైవర్స్ యూనియన్ ఆఫీస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యాలయంలో ప్రతి నెల సమావేశం నిర్వహిస్తూ వారి సమస్యలు చర్చించు కుంటారు. ఈరోజు యూనియన్ వారు కార్పొరే ంటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ గారి నీ ఆహ్వానించి శాలువాతో సన్మానించి చిన్న చిన్న సమస్యలు వారి దృష్టికి తెలిపారు. కార్పొరేటర్ గారు స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఏ.స్వామి ఉపాధ్యక్షుడు వెంకటయ్య, రాము సెక్రటరీ ఎన్ రాజేష్, క్యాషియర్ జూకంటి రాజేష్, జి. స్ నాగరాజ్ జాయింట్ సెక్రెటరీ జే.ప్రశాంత్,ఎం శంకర్ సోషల్ మీడియా మిత్రులు రితీష్ నవీన్ విజయ్ శ్రీకాంత్ బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నాళ్ళో..కెన్నాళ్లకు.. అపూర్వ కలయిక..

- 20 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు..
- దేవరకద్రలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**దేవరకద్ర, జూన్ 1 సమయజ్యోతి**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2004-05లో 10వ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని దేవరకద్రలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యను బోధించిన గురువులను శాలువలతో సన్మానించారు. మేమోంటోలతో సత్కరించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు అప్పట్లో చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఆనాటి చిలిపి చేష్టలను నెమరేసుకున్నారు. రోజంతా అందరు కలిసిమెలిసి ఉండి కలిసే భోజనాలు చేశారు. చాలా రోజుల తర్వాత మళ్లీ కలుసుకోవడంతో ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమం అనంతరం బరువెక్కిన హృదయాలతో ఎవరి గ్రామాలకు వారు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

-సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో వేడుకల నిర్వహణ

-రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు శాఖా మంత్రి శ్రీ జూపల్లి కృష్ణా రావు ముఖ్య అతిథిగా జాతీయ పతాకం ఆవిష్కరణ

-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**దేవరకద్ర, జూన్ 1 సమయజ్యోతి**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయం (కలెక్టరేట్ కార్యాలయం) లో నిర్వహించే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల కు సంబంధించి స్టేజి,సీటింగ్ ఏర్పాట్లు,వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా ఏర్పాట్లు చేసిన స్టాల్స్,సౌండ్ సిస్టం ఏర్పాట్లు కలెక్టర్ పర్యవేక్షించి అధికా రులకు సూచనలు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి గా రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు శ్రీ జూపల్లి కృష్ణా రావు ఉదయం 9 గంటలకు అమర వీరుల స్మారక స్థూపం, ఆర్ బి అతిథి గృహం, మహబూబ్ నగర్ వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయం, మహబూబ్ నగర్ వద్ద మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 9.40 గంటలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాల పై మంత్రి సందేశం ఉంటుందని అన్నారు .ఉదయం 10 గంటలకు తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10-20 గంటలకు విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఉదయం 11 గంటలకు స్టాల్స్ సందర్శన, ఉదయం కార్యక్రమ ముగింపు, తదుపరి తేనీటి విందు వుంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ అడ్మిషన్లకు ఈనెల 8న చివరి తేది

## - ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్

**మక్తల్, జూన్ 1 సమయజ్యోతి**

డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు దోస్త్-2025 ద్వారా రెండో విడత రిజిస్ట్రేషన్ ఈనెల 8 వరకు చేసుకోవచ్చని మక్తల్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఈ. నారాయణ గౌడ్ తెలిపారు. అనంతరం రెండో విడత ప్రచారానికి సంబంధించిన ప్రచార పోస్టర్ ను ఆదివారం కళాశాల అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ మొదటి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోనని వారు, మొదటి విడతలో సీట్లు పొందని వారు రెండవ విడత ద్వారా సీట్లు పొందవచ్చని తెలిపారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారు వెంటనే సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని ప్రిన్సిపల్ నారాయణ గౌడ్ తెలిపారు.




# కౌకుంట్లలో అపూర్వ సమ్మేళనం...

**దేవరకద్ర, జూన్ 1 సమయజ్యోతి**

మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారు అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని సంబురపడ్డారు. తమ గురువులైన రామాచారి, వెంకట్ స్వామి, రాములు, వహీద్ ఖాన్, బాలలింగం, భాగ్యరేఖ, ఉమాపతి రెడ్డి, వెంకటేశ్వర్లు, బాలరాజు, రాంగోపాల్, ముస్తఫాలను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్నేళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రోజంతా కలిసి మెలిసి ఉండి అందరు కలిసే భోజనాలు చేశారు.




# శుభకార్యాలలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్...

## -ఎర్రశేఖర్ యువసేన నాయకుడు వేణుగోపాల్...

**దేవరకద్ర, జూన్ 1 సమయజ్యోతి**

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆదివారం పలు శుభకార్యాలలో పాల్గొన్నట్లు ఎర్ర శేఖర్ యువసేన నాయకుడు వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బికె రెడ్డి కాలనీలో రెడ్డి హాస్టల్ గార్డెన్స్ లో బొక్క శంకరయ్య కుమార్తె జయంతి పుట్టి చీర మహోత్సవంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆయన ఆశీర్వదించారన్నారు. అలాగే జడ్చర్ల కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ గార్డెన్ లో జరిగిన ఉదండాపురం గ్రామానికి చెందిన ఎన్నాశేటి మల్లేష్ కుమార్తె దీక్షిత పుట్టు చీర మహోత్సవములో కూడా మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారని ఆయన తెలిపారు. షాద్ నగర్ శ్రీ రాజా ఏసీ కన్వెన్షన్ హాల్లో జరిగిన రాజాపూర్ మండలం ఈద్గాన్పల్లి గ్రామానికి చెందిన గోర రాఘవేందర్ గౌడ్ కుమార్తె మిధున పుట్టు చీర మహోత్సవ కార్యక్రమంలో కూడా మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారని ఆయన తెలిపారు. అలాగే షాద్ నగర్ లోని ఏ.వీ కన్వెన్షన్ హాల్లో బాండ్యాల రఘుమారెడ్డి మనుమడి డోలారోహణ కార్యక్రమంలో కూడా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నట్లు వేణుగోపాల్ తెలిపారు.



# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి

## -నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**మల్కాజిగిరి బీజూన్ 01 సమయజ్యోతి**

సీనియర్ జర్నలిస్టు,పాత్రికేయం దినపత్రిక ఎడిటర్ పెంటూకర్ శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూఆదివారం మృతి చెందారు. దాదాపు పాతికేళ్ళుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేసిన శ్రీనివాస్ గత కొంతకాలంగా సొంత పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ వయసు 54 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు. శ్రీనివాస్ కు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు. ఆదివారం మల్కాజిగిరిలోని గౌతం నగర్ గల ఆయన నివాసం వద్ద శ్రీనివాస్ భౌతిక కాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య శ్రీనివాస్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. జర్నలిస్టుగా ఎంతో నైపుణ్యంతో చురుగ్గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఆరు నెలల క్రితం హఠాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయారు. రక్తహీనత కరణంగా శ్రీనివాస్ అనారోగ్యం క్షణించిందని, వైద్య చికిత్సలు చేయించినప్పటికీ ఆయన ఆరోగ్యం మెరుగుపడలేదని,నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి చనిపోయారని కుటుంబ సభ్యులు చెప్పారు. జర్నలిజమే ఊపిరిగా అదే వృత్తిని నమ్ముకుని దాదాపు పాతిళ్లుగా వివిధ పత్రికల్లో పని చేసి, ప్రస్తుతం తన సొంత పత్రిక 'పాత్రికేయం' దిన పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ అనారోగ్యానికి గురై చనిపోవడం బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు. పాతికేళ్ళుగా కలాన్ని నమ్ముకొని జర్నలిస్టుగానే కొనసాగిన శ్రీనివాస్ జీవితంల అనేక కష్టాలమయం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తన వృత్తిని, సొంత పత్రికను నిరంతరంగా కొనసాగిస్తూ సమాజానికి సేవలందించారని మామిడి సోమయ్య తెలిపారు. శ్రీనివాస్ అకాల మరణం చాలా బాధాకరని పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మామిడి సోమయ్యతో పాటు జర్నలిస్టులు పద్మారావు ,యువశక్తి కృష్ణారెడ్డి, న్యూస్ భూమ్ మూర్తి, తెలుగు భావుట సత్యం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి పాతికేళ్ళుగా జర్నలిస్టుగా పని చేసి అనారోగ్యంతో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయమని, అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. చాలాకాలం వివిధ పత్రికల్లో పని చేసి సొంత పత్రికను నడుపుతున్న శ్రీనివాస్ ఇన్నేళ్ళు ఏమీ సంపాదించుకోలేదని, పైగా పత్రిక నిర్వహణ కోసం తన సొంతింటిని అమ్ముకుని అద్దె ఇంట్లో ఉంటున్నారని



తెలిపారు. సమాజం కోసం జర్నలిస్టుగా అంకిత భావంతో పని చేసిన శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు.

# శంకుస్థాపన చేసి రెండు నెలలు – నిర్మాణ పనులు ప్రారంభానికి ఇంకెన్నెల్లు.?


## - రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం ఎవరిది.? అధికారులదా... కాంట్రాక్టర్ దా...?

## :- రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్.

## :- సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్.

**గోదావరిఖని 1 జూన్ సమయజ్యోతి:-**

మంథని నియోజక వర్గం ముత్తారం మండలంలోని కేశనపల్లి నుంచి ఓడేడు వరకు ఉన్న ప్రధాన రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా ఉందని,ఇట్టి రోడ్డు మీద ప్రయాణం చేసే వాహన దారులు,ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు నిర్మాణం కోసం రెండు నెలల క్రితం రాష్ట్ర మంత్రి శ్రీదర్ బాబు శంకుస్థాపన చేసినా,రోడ్డు పనులు కాంట్రాక్టర్ ప్రారంభించక పోవడం విచారకరమని,వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడేడ్ నుంచి కేశనపెల్లి మీదుగా మంథని వరకు ఉన్న ప్రధాన రోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఇట్టి రోడ్డు పై నిత్యం వేలాది వాహనాలు,బస్సులు, లారీలు వెళుతుంటాయని, ఇందులో ప్రయాణం చేసే వారు గుంతల రోడ్డు వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ఇట్టి రోడ్డు పై ఎర్ర మొరం పోయడం వల్ల వాహనాల దుమ్ము ధూళి తో రోడ్డు ప్రక్కన ఉన్న గ్రామాల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రక్కన ఉన్న ఇంటర్నెట్ సెంటర్ లు, జిరాక్స్ షాపులు, వివిధ రకాల దుకాణాల్లో ఎర్ర మట్టి దుమ్ము ధూళి పోవడం వల్ల షాప్ యజమానులు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా వర్షం వస్తె ఈ రోడ్డు అంతా బురద గా గుంతలు పడడం వల్ల ప్రయాణం చేసే వారు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.ఇట్టి రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే శ్రీదర్ బాబు శంకుస్థాపన చేసి రెండు నెలలు గడిచినా ఇంత వరకు రోడ్డు పనులు ఎందుకు



ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు.రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడంలో అధికారుల నిర్లక్ష్యమా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి ఇట్టి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి, ప్రజలకు, వాహనదారులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వివిధ డిపార్ట్మెంట్,అధికారులతో స్టేడియంను సందర్శించిన ఆర్జీ 1 జిఎం





**గోదావరిఖని 1జూన్ సమయజ్యోతి:-**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఆర్జీ-1 జియం లలిత్ కుమార్ వివిధ డిపార్ట్ మెంట్ అధికారులతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంను సందర్శించడం జరిగినది. ఈ సందర్భముగా జిఎం మాట్లాడుతూ జూన్ 2 సాయంత్రం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు ఫుడ్ కోర్ట్ స్టాల్స్, ప్రముఖ కళాకారులచే ధూంధాం మరియు కనుల విందు చేసే తెలంగాణ కల్చరల్ షో,జబర్దస్త్ కళాకారులచే నిర్వహించబడును.కావున ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయుటకు కృషి చేయలని తెలిపారు.యూనియన్స్ ప్రతినిధులు మరియు మేనేజ్ మెంట్ ఒకరికొకరు సహకరించుకొంటూ ఈ సారి నిర్వహించు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా జరుపాలని, ఆహ్లాదకరమైన వాతవరణాన్ని తలపించే విధంగా ఏర్పాట్లు ఉండాలని,ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలుగకుండా ప్రతి ఒక్కరూ వేడుకలను విజయవంతం కావడంలో కృషి చేయాలని తెలిపారు.జిఎంతో పాటు వివిధ శాఖాధిపతులు పాల్గొన్నారు.



# తనకి బతకాలని లేదనే బాధని రష్మికతో పంచుకున్న అభిమాని.. ఏం సలహా ఇచ్చిందంటే..!

ఛలో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించి ఆ తర్వాత మంచి విజయాలు అందుకొని బాలీవుడ్‌లోను సత్తా చాటుతుంది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా మారిన ఈ ముద్దుగుమ్మ గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండతో ఎఫైర్ విషయంలో ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. అయితే రష్మిక ఈ స్థాయికి రావడానికి చాలా కష్టాలు పడింది. ఆమె జీవితం పూలపాన్పు ఏమీ కాదు. చిన్నప్పుడుఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ అమ్మడు ఎన్నో అవరోధాలని ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరింది.బాల్యంలో తన తల్లిదండ్రులు అద్దె కట్టలేక ఎన్నోసార్లు ఇళ్లు మారాల్సి వచ్చిందని, పేరెంట్స్ పడుతున్న కష్టాలు చూసి కనీసం ఓ బొమ్మ కొనివ్వమని కూడా అడిగేదాన్ని కాదంటూ అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే చిన్నప్పుడు పడ్డ ఆ ఆర్థిక కష్టాలే తనకు డబ్బు విలువ తెలియజేసేలా చేసిందని పేర్కొంది. కెరీర్ విషయంలో స్థిరంగా ఉండాలని, మనసుకు నచ్చిన పని చేయాలని తాను అందరికీ సలహా ఇస్తానంటూ రష్మిక పేర్కొంది. కూర్గ్ లాంటి ఒక చిన్న పట్టణంలో పుట్టిన తాను, ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే అని తెలియజేసింది. ఈ ప్రయాణంలో ఎదురయ్యేవి కఠినమైన పాఠాలు కావు, అన్నీ విలువైన అనుభవాలే. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండేందుకు ప్రయత్నించండి. కానీ, ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి సారించండి అని స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చింది.ఇక ఒక అభిమాని, "జీవితంలో ప్రతిదీ తప్పుగా జరిగే సమయంలో, కనీసం బతకాలని కూడా అనిపించకపోతే, ఎలా ఎదుర్కోవాలి? నేను విలువలేని మనిషినిగా అనిపిస్తోంది. దయచేసి సూచనలివ్వండి" అంటూ రష్మికను అడిగారు.దానికి స్పందించిన రష్మిక.. , "నీకు నమ్మకంగా ఉన్న వాళ్ళ మధ్య ఉంటే ఈ రోజు కూడా గడిచిపోతుంది అని నమ్మాలి. అదే పనిని రేపూ, ఎల్లుండీ కొనసాగిస్తూ ఉంటే ఆ తరువాత నీకే అర్థం అవుతుంది.. నీవు ఎదుగుతున్నావు అని, కష్టాలని సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నావు అని. ఆ తర్వాత నీ శక్తిని చూసి నీకే గర్వంగా అనిపిస్తుంది అంటూ రష్మిక చాలా తెలివిగా అభిమానికి సమాధానం ఇచ్చింది. ఆమెపై ప్రశంసల జల్లు కురుస్తుంది. కాగా, రష్మిక మందన్న గత రెండేళ్లలో నటించిన మూడు బ్లాక్‌బస్టర్ సినిమాలు యానిమాల్, పుష్ప 2, ఛావా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 3వేల 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన విషయం తెలిసిందే.

# బద్మాషులు సినిమా బలగం లాంటి ఫీల్ గుడ్ మూవీ – డైరెక్టర్ శంకర్ చేగూరి

: కుటుంబ సభ్యులతో కలిసి చూడాల్సిన చిత్రం "బద్మాషులు" అని మూవీ డైరెక్టర్ శంకర్ చేగూరి అన్నారు. సినిమాలో హాస్యంతోపాటు గ్రామీణ నేపథ్యం ఉంటుందన్నారు. ఈ మేరకు బద్మాషులు చిత్ర యూనిట్ సభ్యులు ఆదివారం సిరిసిల్లలో సందడి చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు శంకర్ చేగూరి సినిమాకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.బద్మాషులు సినిమా బలగం లాంటి ఫీల్ గుడ్ మూవీ అన్నారు. హీరోలుగా మహేశ్ చింతలతోపాటు సిరిసిల్లకు చెందిన కారంపురి విద్యాసాగర్‌లు నటించారని తెలిపారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చిన్న పిల్లల నుండి పెద్దవాళ్లు అందరూ ఎటువంటి బూతులు లేని ఈ సినిమాను సరదాగా చూడవచ్చునని చెప్పారు. సిరిసిల్లకు సినిమా ప్రమోషన్‌కు వచ్చిన సందర్భంగా మీరు ఆదరించిన తీరు సంతోషంగా ఉందన్నారు.బలగం సినిమాకు తక్కువ కాకుండా బద్మాషులు సినిమా ఉంటుందన్నారు. ఈ నెల 6న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని థియేటర్లలో సినిమా విడుదల కానుందని చెప్పారు. చిన్న సినిమాను ఆదరించి విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రేక్షక దేవుళ్లపై ఉందన్నారు. హీరోలుగా నటించిన చింతల మహేశ్, కారంపురి విద్యాసాగర్లు మాట్లాడుతూ సినిమా 2గంటల పాటు హాస్యంతో అలరిస్తుందన్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి సినిమాను చూడవచ్చునని తెలిపారు.ప్రేక్షకులు తమ సినిమాను మీ సినిమాలా భావించి ఆదరించాలని కోరారు. ఈ నెల 6న థియేటర్‌కు వెళ్లి సినిమాను విజయం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆకునూరి దేవయ్య, నక్క శ్రీకాంత్, గజ్జెల అశోక్, తదితరులున్నారు.



# మ్యాడ్ హీరో గ్యాంబ్లర్స్ ట్రైలర్ మాములుగా లేదుగా.. పక్కా హిట్టేనా ?

'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన సంగీత్ శోభన్ ఇప్పుడు తన ప్రధాన పాత్రలో గ్లాంబ్లర్స్ అనే చిత్రంతో ప్రేక్షకులని పలకరించేందుకు సిద్ధమయ్యాడు. ఎప్పుడో విడుదల కావలసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు థియేటర్స్‌లోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ జోరుగా చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు. నాలు రోజుల క్రితం టీజర్, ఫస్ట్ సాంగ్ ను రిలీజ్ చేసారు. తాజాగా ట్రైలర్ ను ఆవిష్కరించారు.'ఆడటం చేతగాని వాడికి జూదం అంటే నేరం అనిపిస్తుంది.. ఆడటం తెలిసిన వాడికి జూదం నేరం కాదు ' అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్ లో ఒక క్లబ్ లో జరిగే సన్నివేశాలను చూపించారు.ఇందులో కొందరు వ్యక్తులు క్లబ్ లో గేమ్ ఆడటం, హీరో వాళ్ళతో ఏదో డీల్ సె చేసుకోవడం, దాని వెనుక ఇంకేదో మిస్టరీ ఉందని అనుకునేలా ఈ ట్రైలర్ ఉంది.ఈ చిత్రంలో మిస్టరీతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ దండిగా ఉంటుందని అర్ధమవుతుంది. మ్యాడ్, 'మ్యా స్క్వేర్' సినిమాల్లో కామెడీతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్.. గ్యాంబ్లర్స్ అనే చిత్రంలో చాలా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. కౌబాయ్ తరహా కాస్ట్యూమ్స్ లో కనిపించి ఆకట్టుకున్నారు. ప్రశాంతి చారులింగా, రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్, సాయి శ్వేత, జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, మధుసూదన్ రావు తదితరులు ఈ చిత్రం ఇతర పాత్రలు పోషించారు.ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనం రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించగా, ఈ చిత్రం చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 6న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.




EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685